


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక

www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 1 | సంచిక : 32 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 29 మే 2026 | వెల : 2-00

## చరిత్ర ఉన్నంత వరకు
# తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్

- సినీ, రాజకీయ చరిత్రలో ఆయన మార్గం అనితరసాధ్యం
- అన్నగారి ఆశయాలు కొనసాగిస్తున్నాం
- మహానాడులో తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు ఘన నివాళి
- ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని ఏకగ్రీవ తీర్మానం



“

‘దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ అంత ఆకర్షణ కలిగిన నాయకుడు ఇప్పటికీ లేరు. అవినీతి రాజకీయాలను కడిగిపారేయాలన్న పట్టుదల ఆయన్ను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది. ప్రాంతీయ పార్టీ అయిన తెదేపా జాతీయ రాజకీయాల్లోనూ కీలకపాత్ర పోషించింది. ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించింది. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటుకు దోహదం చేసింది. ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా.. రైతుకు నేస్తం.. బడుగుబలహీన వర్గాలకు ధైర్యం.. యువతకు భవిష్యత్తు.. మహిళలకు అండ.. కార్మికులకు అభయం. అన్ని వర్గాలూ కీర్తించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అన్న ఆయన సిద్ధాంతమే మనకు ఎప్పటికీ ఆదర్శం. పార్టీ పసుపు జెండా అంటే తెలుగువారి ఆత్మగౌరవం. ఈ పవిత్రమైన రోజున ఆయన ఆశయాలకు అంకితమై ఆయన సిద్ధాంతాలను భావితరాలకు అందించాలి’ అని చెప్పారు.

అమరావతి, స్వర్ణసాగరం

చరిత్ర ఉన్నంత వరకు తెలుగువారి గుండెల్లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) శాశ్వతంగా నిలిచిపోతారని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఆయన జయంతి తెలుగు జాతికి పండుగ రోజు అని వెల్లడించారు. గురువారం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని మహానాడులో ఆయన విగ్రహానికి చంద్రబాబు ఘన నివాళులర్పించారు. అనంతరం ‘ఎన్టీఆర్‌కు నివాళి’లో మాట్లాడారు. ‘సబ్‌రిజిస్ట్రార్ ఉద్యోగాన్ని వదిలి సినిమాల్లోకి వెళ్లడం.. సినీ చరిత్రలో అత్యున్నత స్థాయికి ఎదగడం, ప్రజల కోసం పార్టీ పెట్టి 9 నెలల్లోనే సీఎం కావడం ఇవన్నీ ఎన్టీఆర్‌కు మాత్రమే సాధ్యమయ్యాయి. స్వీయ క్రమశిక్షణ, నీతి, నిజాయతీ, పట్టుదల ఎన్టీఆర్ విధానం. పాలు అమ్ముతూ చదువుకున్నా.. ప్రభుత్వ ఉద్యోగం చేసినా.. సినిమాల్లో నటించినా.. రాజకీయాల్లోకి వచ్చినా ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని వీడలేదు. 45 ఏళ్లు వెండితెరపై ఏ పాత్ర పోషించినా తిరుగులేదనిపించుకున్నారు. అలాంటి పాత్రలు వేయాలంటే మళ్లీ ఎన్టీఆరే పుట్టాలి తప్ప వేరే వాళ్లకు - మిగతా3లో

## పెన్నా, బనకచర్లతో
# గోదావరి- కావేరి అనుసంధానం



- సాకారమైతే రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం
- 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే శ్రేణులు సిద్ధం కావాలి
- అదరగొట్టిన వర్చువల్ మహానాడు.. ముగింపు సభలో చంద్రబాబు
- గొడ్డలి పార్టీకి అధికారం పోయినా.. అహంకారం తగ్గలేదని ధ్వజం

అమరావతి, స్వర్ణసాగరం

పెన్నా, బనకచర్ల ద్వారా గోదావరి- కావేరి నదుల అనుసంధానంపై కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఇది సాకారమైతే రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. సీఎం అంటే - మిగతా3లో



## జెన్‌జీ ఆశించే విధంగా
# సంస్కరణలు

అమరావతి, స్వర్ణసాగరం

రాజకీయాలైనా, ప్రభుత్వమైనా సంస్కరణలకు తెలుగుదేశం నాంది అని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ‘కార్యకర్తే అధినేతతో పాటు నా తెలుగుదేశం – నా బాధ్యత నినాదాన్ని బలంగా తీసుకెళ్తామని’ వెల్లడించారు. జెన్ జీ పార్టీ నుంచి ఏం ఆశిస్తుందో అందుకు తగ్గట్టుగా సంస్కరణలు నిరంతరం - మిగతా2లో




## నీట్ రీటెస్ట్‌పై కేంద్రం కీలక నిర్ణయం

- ప్రధాని కార్యాలయం పర్యవేక్షణలో ఎగ్జామ్?!
- రీటెస్ట్ ప్రక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు




## 52శాతం తగ్గిన ప్రాంతీయ పార్టీల ఆదాయం

- ఇన్‌కమ్‌లో ఒణా టాప్, టీఎంసీ సెకండ్
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారీగా తగ్గిన ప్రాంతీయ పార్టీల ఆదాయం
- అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 52 శాతం తగ్గుదల



## జల వివాదాల పరిష్కారానికి
# సహకరించుకోండి

- కెన్-బెట్వాను ఆదర్శంగా తీసుకోండి
- రాష్ట్రాలకు ప్రధాని మోదీ సూచన
- “ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్తు వ్యవస్థల ఏర్పాటును నగరాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రోత్సహించాలి
- ముఖ్యంగా నివాస సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలపై దృష్టిపెట్టాలి
- విద్యుత్తుపై వ్యయాన్ని తగ్గించి, ఇంధన భద్రత పెంచేందుకు, శుద్ధ ఇంధనాన్ని సామాజిక స్థాయిలో ప్రోత్సహించేందుకు ఇది అవసరం

## సిద్ధరామయ్య
# రాజీనామా



- కర్ణాటక ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకున్న కాంగ్రెస్ సీనియర్ నేత
- మంత్రులు, ఇతర నాయకులకు అల్పాహార విందు
- అధిష్టానం ఆదేశాల మేరకు మనస్ఫూర్తిగా రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి
- రానున్న రెండేళ్లు డీకే శివకుమార్ సీఎంగా కొనసాగుతారని స్పష్టీకరణ
- అనంతరం లోక్‌భవన్‌లో గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ సమర్పణ
- ఢిల్లీకి వేర్వేరుగా పయనమైన సిద్ధరామయ్య, డీకే శివకుమార్
- ప్రభుత్వ ఏర్పాటుపై నేడు స్పష్టత వచ్చే అవకాశం



# చరిత్ర ఉన్నంత వరకు తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్

-మొదటిపేజీ తరువాయి

సాధ్యం కాదు. మనకు ఐదేళ్లు అవకాశమిచ్చి ఏం చేశారని అడిగితే తడుముకుంటాం. 13 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారు. ఆయన పేరు తలుచుకుంటే నరనరాల్లో ఉత్తేజం, ఆత్మవిశ్వాసం, పట్టుదల వస్తాయి' అని పేర్కొన్నారు.

అంతటి ఆకర్షణీయమైన నేత ఇప్పటికీ లేరు

'దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ అంత ఆకర్షణ కలిగిన నాయకుడు ఇప్పటికీ లేరు. అవినీతి రాజకీయాలను కడిగిపారేయాలన్న పట్టుదల ఆయన్ను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది. ప్రాంతీయ పార్టీ అయిన తెదేపా జాతీయ రాజకీయాల్లోనూ కీలకపాత్ర పోషించింది. ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించింది. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటుకు దోహదం చేసింది. ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా.. రైతుకు నేస్తం.. బడుగుబలహీన వర్గాలకు ధైర్యం.. యువతకు భవిష్యత్తు.. మహిళలకు అండ.. కార్మికులకు అభయం. అన్ని వర్గాలూ కీర్తించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అన్న ఆయన సిద్ధాంతమే మనకు ఎప్పటికీ ఆదర్శం. పార్టీ పసుపు జెండా అంటే తెలుగువారి ఆత్మగౌరవం. ఈ పవిత్రమైన రోజున ఆయన ఆశయాలకు అంకితమై ఆయన సిద్ధాంతాలను భావితరాలకు అందించాలి' అని చెప్పారు.

**అప్పటి ఆశయాలే కొనసాగుతున్నాయి..**

'1983 ఎన్నికల్లో ఎన్టీఆర్ యువత, విద్యావంతులకు ఎలా అవకాశం ఇచ్చారో దాన్నే కొనసాగిస్తున్నాం. గత ఎన్నికల్లో 65 మంది విద్యావంతులు, 23 మంది మహిళలకు టికెట్లిచ్చాం. యువత, మహిళలకు ప్రాధాన్యం మన పార్టీ ఆశయాల్లోనే ఉంది. మరో 40 ఏళ్లకు సరిపడా నాయకత్వం ఇవ్వాలనే ఉద్దేశంతో ముందుకెళుతున్నాం. మహిళలకు ఎన్నికల్లో 33% టికెట్లు ఇవ్వాలని ఇప్పటికే లోకేశ్ ప్రతిపాదించారు.



తెలుగుజాతిని అగ్రగామిగా తయారు చేసేందుకు అంకితమవుదాం' అని తెలిపారు.

**ఎన్టీఆర్‌కు నేతల నివాళి...**

తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రులు, ఎమ్మెల్యేలు, తెదేపా నాయకులు కొనియాడారు. మహానాడులో గురువారం 'ఎన్టీఆర్‌కు నివాళి'లో పలువురు ప్రసంగించారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇప్పటికీ పేర్లు మార్చి అమలుచేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌కు నివాళిగా రూపొందించిన వీడియో ప్రదర్శించారు.

**భారతరత్న అందరి డిమాండ్**

తెలుగువారు ఆరాధించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్. తెలుగు జాతికి, దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించి తెలుగువారందరి కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్‌కు దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను ప్రకటించాలని కోరుతూ ఈ మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోంది' అని చంద్రబాబు ప్రకటించారు. క్లస్టర్ నుంచి కేంద్ర కార్యాలయం వరకు మహానాడులో పాల్గొన్నవారంతా లేచి నిలబడి ఆ తీర్మానానికి ఆమోదం తెలిపారు.

# పెన్నా, బనకచర్లతో గోదావరి- కావేరి అనుసంధానం

-మొదటిపేజీ తరువాయి

కామన్ మ్యాన్.. సాధారణ ప్రజలకు ఎంత అందుబాటులో ఉంటే పేదలకు అంత న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రగతి అనేది ఐచ్ఛికం కాదు తప్పనిసరి అని, ప్రగతి లేకుంటే సుస్థిరత ఉండదని స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో మహానాడు ముగింపు సందర్భంగా చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గొడ్డలి పార్టీకి అధికారం పోయినా, ప్రతిపక్ష హోదా కూడా దక్కకపోయినా అహంకారం మాత్రం తగ్గలేదని దుయ్యబట్టారు. రాజకీయాల్లో అదొక విలువల్లేని పార్టీ అని ధ్వజమెత్తారు. 'గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్.. ఎన్డీయే ఎగైన్ అండ్ ఎగైన్' అంటూ కార్యకర్తలతో నినాదాలు చేయించారు. చంద్రబాబు ప్రసంగంలో ముఖ్యాంశాలివీ..

వైకాపా నైజమే అంత.. వాళ్లు కరడుగట్టిన నేరస్థులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంతకం డీఎస్సీపై చేశాం. వైకాపా నేతలు కోర్టులో పిటిషన్లు వేసినా అడ్డంకులు తొలగించుకుని ఉద్యోగాలిచ్చాం. ఏడాది తర్వాత ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.

అసాక్షి పేపర్‌లో ఏదో రాస్తారు. తర్వాత ఆ పార్టీ నాయకులు మాట్లాడతారు. లేని సమస్య సృష్టించాలని చూస్తున్నారు. వైకాపా నైజమే అంత. వాళ్లు కరడుగట్టిన నేరస్థులు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక 16 వేల ఉద్యోగాలుఇస్తే సంతోషించాల్సింది పోయి కుట్రలు చేస్తున్నారు.

సాక్ష్యాలుంటే ఇవ్వండి.. చర్యలు తీసుకుంటాం. తప్పుడు ప్రచారాలు చేసే వైకాపా నేతల్ని నడిరోడ్డులో నిలబెడతా.

భేషజాలు లేకుండా పనిచేయాలి

పార్టీ నేతలు, కార్యకర్తలందరూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి. 2029 ఎన్నికలకూ ఇప్పటి నుంచే సిద్ధం కావాలి. 2024 ఎన్నికల్లో మాదిరిగానే భేషజాలు లేకుండా పనిచేయాలి. అన్ని ఎన్నికల్లోనూ మళ్లీ మళ్లీ మనమే గెలవాలి.

జీవితాంతం ప్రజాసేవలో కొనసాగాలనే ఆలోచన ప్రజాప్రతినిధులకు ఉండాలి. ఎన్నికలెప్పుడో వస్తాయి.. అప్పుడు సరిచేసుకుంటామంటే చేయిదాటిపోతుంది. ఎన్డీయే పార్టీలతో సఖ్యతగా ఉండాలి. ఎన్నికలప్పుడు కలిసొస్తారులే అనుకుంటే సరికాదు.

మీ ప్రాంతాల్లో ప్రజామోదం పొందండి.. పార్టీ మిమ్మల్ని అన్ని విధాలా గౌరవిస్తుంది.

సూపర్‌సిక్స్, బాబు ష్యూరిటీ– భవిష్యత్తు గ్యారంటీపై గతంలో బ్రహ్మాండంగా ప్రచారం చేశారు. ఓట్లు వేయించారు. ఇప్పుడు వారందరికీ ప్రభుత్వం లబ్ధి కల్పిస్తోంది. దాన్ని ప్రజలకు వివరించే బాధ్యత కార్యకర్తలే తీసుకోవాలి. పథకాలు, పనులు సరిగా అమలవుతున్నాయో లేదో కూడా మీరే చూడాలి.

ప్రవర్తన ముఖ్యం.. మరక అంటనీయొద్దు

ప్రవర్తనే కార్యకర్తలు, నేతలు, పార్టీకి శ్రీరామరక్ష. డబ్బు కావాలంటే మళ్లీ సంపాదించుకోవచ్చు. ప్రవర్తన దెబ్బతింటేమరక పడుతుంది. అలాంటివి అంటనీయొద్దు.

రాజకీయ నాయకుడికి భావోద్వేగాలను నియంత్రించుకునే ఓపిక ముఖ్యం. నోరు జారితే శాశ్వతంగా గుర్తుంటుంది.

పర్చూరులో ఒక నాయకుడు తన ఆస్తిని అమ్మి ఎస్సీ వ్యక్తిని సర్పంచిగా గెలిపించారు.

కార్యకర్తలకు నీతి, నిజాయతీగా డబ్బు సంపాదించే మార్గం చూపాలి. అందుకే ఐఎస్‌బీని కన్సల్టెంట్‌గా నియమించాం.

మహిళా రిజర్వేషన్ కోసం పోరాడతాం

2029 ఎన్నికల్లో మహిళలకు తెదేపా తరఫున 33% టికెట్లిస్తామని కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ చెప్పారు. నాకేం అభ్యంతరం లేదు. ఎన్నికల్లో పోటీకి ఆడబిడ్డలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి.

మహిళా రిజర్వేషన్ కోసం పోరాడతాం.. ప్రధాని మోదీ కూడా మహిళా రిజర్వేషన్లపై స్పష్టంగా ఉన్నారు. ఒకవేళ వీలు కాకుంటే తెదేపా తరఫున అమలు చేస్తాం.

వర్చువల్ మహానాడు చరిత్రాత్మకం

1,875 క్లస్టర్లలో.. 12 దేశాల్లో 18 కేంద్రాల్లో వర్చువల్ మహానాడు ఒక పెద్ద ప్రయోగం. లక్షల మంది హాజరైన వర్చువల్ మహానాడు చరిత్ర సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పార్టీలకు రోల్‌మోడల్‌గా నిలిచింది.

## రెగ్యులర్ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



గన్నవరం, స్వర్ణసాగరం

స్థానిక కొత్తపేటలోని రోటరీ కళ్యాణ మండపంలో ఈనెల 31వ తేదీ ఆదివారం రెగ్యులర్ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జీబీఆర్ ఫౌండేషన్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం మానవతా సంస్థలు తెలిపాయి. కొసరాజు నాగేశ్వరరావు, చిరంజీవి, తాన్యాకుమారిల స్మారకార్థం నిర్వహించే ఈ క్యాంపును వినియోగించు కోవాలని నిర్వాహకులు అనుమోలు వెంకటేశ్వరరావు, కర్ర వరప్రసాద్, మరీదు వరప్రసాద్, వీవీ కృష్ణమోహన్ గురువారం విలేకరుల సమావేశంలో ప్రకటించారు బీపీ, షుగర్, పిట్స్ (మూర్ఛ) పక్షవాతం వ్యాధులకు ఈ క్యాంపు ఉపయోగపడుతుందని. రిపోర్టులు పరిశీలించి రెండు నెలలకు సరిపడా మందులు కేవలం ?200కు అందిస్తామని. డాక్టర్ గోపాలం శివన్నారాయణ , డాక్టర్ సీ. అంజనీ కుమార్, డాక్టర్ వి. మనస్వి, డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ శ్రావ్యలు వైద్యం అందిస్తారని అన్నారు. ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ నేతృత్వంలో ఏపీ, తెలంగాణలోని 40 ప్రాంతాల్లో 22 ఏళ్లుగా ఈ క్యాంపులు నిర్వహిస్తున్నామని, సంవత్సరానికి 55 వేల మందికి వైద్య సేవలు అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. బీపీ, షుగర్ అదుపులో ఉంచుకోకపోతే గుండె, మూత్రపిండాలు, కంటిచూపు దెబ్బతింటాయని. వైద్య ఖర్చులు భరించలేక ప్రజలు దూరమవుతున్నారని, ఈ నేపథ్యంలోనే సుందరయ్య విజ్ఞాన కేంద్రం, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి (మే, జూలై, సెప్టెంబర్, నవంబర్, జనవరి, మార్చి నెలలో చివరి ఆదివారం) ఉదయం 6 నుంచి 10 గంటల వరకు ఈ క్యాంపు జరుగుతుందని అన్నారు. షుగర్ ఉన్నవారు క్యాంపుకు 2–3 రోజుల ముందు పరీక్షలు చేయించుకుని రిపోర్టులు తీసుకురావాలని. బీపీ ఉన్నవారు బీపీ రిపోర్టు, గతంలో వాడుతున్న మందుల అట్టలు తీసుకురావాలని. క్యాంపులో ఎలాంటి పరీక్షలు ఉండవు అని, ఇన్సులిన్ వాడేవారికి ప్రతి సీసా రూ. 75కు అందుతుందని. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## జెన్‌జీ ఆశించే విధంగా సంస్కరణలు

-మొదటిపేజీ తరువాయి

ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయాల్లో సంస్కరణలనేవి నిరంతర ప్రక్రియన్నారు. మంగళగిరిలో ఆయన మీడియాతో చిట్?చాట్ నిర్వహించారు. సంస్కరణలపై ఇగోలు లేకుండా కూర్చుని ఎంతైనా చర్చించేందుకు తెలుగుదేశం పార్టీ అందరి వేదికని లోకేశ్ స్పష్టం చేశారు. రెండో రోజు మహానాడులో మధ్యాహ్నం వరకూ 11.27లక్షల మంది హాజరయ్యారని పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. అతివలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు టీడీపీ కట్టుబడి ఉందని తెలిపారు. అంతేకాక నియోజకవర్గాల్లో సమర్థ మహిళ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తామని వివరించారు. ఈ సంస్కరణను ఓ క్రమపద్ధతిలో చేసి చూపెడతామన్నారు. డీఎస్సీలో ఒక్క నియామకమైనా నిబంధనలకు విరుద్ధంగా ఉందనే విషయాన్ని చూపే ధైర్యం గొడ్డలి పార్టీ నేతకు ఉందా అని లోకేశ్ ప్రశ్నించారు. దీనిపై ఎన్ని కోర్టు కేసులు వేసినా న్యాయస్థానం అన్నింటికీ క్లీన్?చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. జగన్ ట్యూబ్?లైట్ కాబట్టే నియామకాలు జరిగిన ఆరు నెలల తర్వాత డీఎస్సీపై అసత్య ప్రచారాలు చేస్తున్నాడని మండిపడ్డారు. రాజారెడ్డి రక్తచరిత్రపై జగనే ప్రస్తావన తెచ్చి ప్రజలందరికీ తెలిసేలా చేశారని లోకేశ్ ఎద్దేవా చేశారు.

# 'అందుకే.. టీడీపీ మహానాడులో రాజకీయ డ్రామా'

తాడేపల్లి

మెగా డీఎస్సీ స్కామ్ బయటపడడంతో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో ప్రజల దృష్టి మళ్లించేందుకే టీడీపీ మహానాడులో రాజకీయ డ్రామాకు తెర లేపారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నాగ మల్లీశ్వరి ఫైర్ అయ్యారు. తొలి సంతకం అంటూ నానా హడావిడి చేసి నిర్వహించిన డీఎస్సీ--2025లో ప్రభుత్వం పెద్ద స్కామ్ చేసిందని ఆమె ఆరోపించారు. అందుకే అది మెగా డీఎస్సీ కాదని ఒక దగా డీఎస్సీ అని అభివర్ణించారు. చెప్పుకోవడానికి రెండేళ్లుగా చేసిందేమీ లేదని, అందుకే అదే పనిగా జగన్‌పైనా, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపైనా విమర్శలు, నిందల పర్వంతోనే మహానాడు నిర్వహిస్తున్నారని నాగ మల్లీశ్వరి తేల్చి చెప్పారు. కాబట్టి నాడు ఎన్టీఆర్ హయాంలో నిర్వహించిన మహానాడుకు, ఇప్పటి ఈ మహానాడుకు మధ్య నక్కకు నాక లోకానికి ఉన్న తేడా ఉందని చెప్పారు. వర్చువల్ మహానాడు సమావేశాలకు చివరకు పార్టీ కార్యకర్తలు కూడా రావడం లేదని, అందుకే రికార్డింగ్ డ్యాన్స్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, డ్వాక్రా మహిళలను బెదిరించి, సమావేశాలకు తీసుకొచ్చారని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన నాగ మల్లీశ్వరి తెలిపారు.

ప్రెస్‌మీట్‌లో నాగ మల్లీశ్వరి ఇంకా ఏం మాట్లాడారంటే..:

**అందుకోసమేనా మీ 'మహానాడు'?:**

టీడీపీ మహానాడు సమావేశాలు పూర్తి హాస్యాస్పదంగా మారాయి. తనకు తానే విజనరీ అని చెప్పుకునే చంద్రబాబు ఇవాళ కామెడీ వ్యక్తులతో సమావేశాలు నిర్వహించడం రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారు. ఈ రెండేళ్లలో రాష్ట్రానికి ఏమి చేశారో, అభివృద్ధి కోసం ఏ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారో చెప్పకుండా.. రాబోయే రోజుల్లో ఏం చేస్తారన్న దానిపైనా మాట్లాడకుండా కేవలం జగన్‌గారిని తిట్టడానికే మహానాడు వేదికగా మార్చుకున్నారు. వైఎస్ జగన్ కాలిగోటికి




కూడా సరిపోని వ్యక్తులతో విమర్శలు చేయించడం పూర్తిగా దిగజారిన చంద్రబాబు నైజానికి అద్దం పడుతోంది.

**స్త్రీ శక్తి పేరు పెట్టుకోవడం విడ్డూరం:**

రాష్ట్ర ప్రజల చెవుల్లో పువ్వులు పెడుతూ టీడీపీ నేతలు మాట్లాడుతున్నారు. మహానాడులో 1160 సార్లు జగన్ పేరు జపించారు. మహిళల కోసం పోరాడుతున్నట్లు 'స్త్రీ శక్తి' అంటూ మహానాడుకు పేర్లు పెట్టుకోవడం విడ్డూరంగా ఉంది. మహానాడుకు మహిళలు రావడం లేదనే పరిస్థితిలో స్త్రీశక్తి అంటూ హడావిడి చేస్తున్నారు. కొన్ని చోట్ల రికార్డింగ్ డ్యాన్సులు కూడా పెట్టారు. మహిళల గౌరవం గురించి మాట్లాడే అర్హత మీకు ఉందా? 'కనిపిస్తే ముద్దన్న పెట్టాలి.. లేకపోతే కడుపైనా చేయాలి' అన్న డైలాగులు చెప్పింది మీ మామ బాలకృష్ణ కాదా?. చంద్రబాబు క్రెడిబులిటీని తగ్గించి లోకేష్‌ను హైలైట్ చేయడానికే ఈ మహానాడు నిర్వహిస్తున్నారు. నటనలో భాస్కర్ అవార్డు చంద్రబాబు, లోకేష్‌కే ఇవ్వాలి. అంత పెద్ద పెర్ఫార్మెన్స్ చేస్తున్నారు.

**అనిత వ్యాఖ్యలు హాస్యాస్పదం:**

మహానాడు తొలి రోజు హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో మహిళా బిల్లు ద్వారా 30 శాతం రిజర్వేషన్లు ఇచ్చినా, ఇవ్వకపోయినా మా లోకేష్ మహిళలకు అవకాశాలు ఇస్తారని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అనిత.. నీకు హోం మంత్రి పదవి ఎలా వచ్చిందో ఒకసారి ఆలోచించుకో. జీవితాంతం రుణపడి ఉండాల్సింది జగన్ గారికే తప్ప చంద్రబాబు, లోకేష్‌కు కాదు. దళిత మహిళలకు హోం మంత్రి పదవి ఇచ్చిన చరిత్ర జగన్‌గారిది. మహిళలకు 50 శాతం పదవులు, పనుల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ 2019--2024 మధ్య చట్టబద్ధంగా అవకాశాలు కల్పించకపోయి ఉంటే ఇవాళ నీకు ఆ పదవి వచ్చేదా? చంద్రబాబుకు నిజంగా నీపై అంత ప్రేమ ఉంటే గతంలో ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? ఇవాళ పరిస్థితులు మారడంతో మంత్రి పదవి ఇచ్చారు. ఏది పడితే అది మాట్లాడి జగన్‌ను తిడితే సరిపోతుంది అనుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరు.

**బూతులు. నిందలు. విమర్శలు.. ఇదే మహానాడు:**

మహానాడు అంటే నాలుగు బూతులు, నాలుగు విమర్శలు, నాలుగు తిట్లు, నాలుగు నిందలు అన్నట్టుగా మార్చేశారు. ఒక్కసారి ఆలోచించుకోండి.. 175 నియోజకవర్గాల అభ్యర్థులను ఒకే గదిలో కూర్చోబెట్టి జగన్ గారు మీటింగ్ పెడితే మీ మహానాడు మొత్తం కొట్టుకుపోతుంది. అదే జగన్ స్టామినా. అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు సిద్ధమని లోకేష్ అంటున్నారు. దేనిమీదైనా చర్చకు మేం సిద్ధం. మా ఎమ్మెల్యేలు మీతో చర్చకు వస్తారు రెడీనా? కానీ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడితే ప్రజలు హర్షించరు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కాదు.. మేం రాసిన రెడ్‌బుక్ రాజ్యాంగమే రాష్ట్రంలో నడవాలని మీరు చేస్తున్న ప్రయత్నాలు చివరకు మీ పార్టీని భూస్థాపితం చేస్తాయని మర్చిపోతున్నారు.

**ఇప్పటికీ ఎన్టీఆర్ పేరునే వాడుకుంటున్నారు:**

ఎన్నికల సమయంలో ఆడబిడ్డకు నెలకు రూ.1500, మూడు ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం అంటూ ఎన్నో హామీలు ఇచ్చినా అమలు చేయలేదు. 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' అంటూ ప్రచారం చేసుకోవడం తప్ప 22 నెలల పాలనలో ఒక్క శ్వేతపత్రం కూడా విడుదల చేయలేదు. ఎన్టీఆర్ పథకాలు చెప్పుకోవడం తప్ప చంద్రబాబు స్వయంగా ప్రారంభించి పూర్తి చేసిన ఒక్క పథకం పేరైనా చెప్పగలరా? 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఇప్పటికీ ఎన్టీఆర్ పేరునే వాడుకుంటున్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లుకు మొదటి మద్దతు తెలిపింది జగన్ గారే. ఇప్పుడు అదే విషయంపై క్రెడిట్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

**తల్లి, చెల్లి పేర్లతో చిల్లర రాజకీయాలు:**

పాలనా వైఫల్యాలు, డీఎస్సీ స్కామ్ బయట పడడంతో ప్రజల దృష్టి మళ్లించేందుకే మహానాడును వాడుకుంటున్నారు. డీఎస్సీ ప్రశ్నాపత్రం అప్‌లోడ్ చేసిన వ్యక్తికే టాప్ ర్యాంక్ ఎలా వచ్చిందో లోకేష్ సమాధానం చెప్పాలి. ఇది మెగా డీఎస్సీనా? లేక దగా డీఎస్సీనా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వాటికి సమాధానం చెప్పలేక తల్లి, చెల్లి పేర్లతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. 'గొడ్డలి పార్టీ' అంటూ మాట్లాడేవాళ్లు ముందుగా తమ పార్టీ చరిత్ర చూసుకోవాలి. మీది వెన్నుపోటు పార్టీ కాదా? గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన దిశ యాప్ ఎంతో మంది మహిళలకు రక్షణ కల్పించింది. దాన్ని తీసేసి శక్తి యాప్ తెచ్చారని, మరి దాని వల్ల ఎవరికైనా ఉపయోగం ఉందా? అని ప్రశ్నించిన నాగ మల్లీశ్వరి, చంద్రబాబు కూటమి పాలనలో మహిళలే ఎక్కువగా మోసపోతున్నారని చెప్పారు.

# "విజయవంతంగా" ముగిసిన" వర్చువల్" "మహానాడు"




తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 28

మండలంలోని విలుకానిపల్లి టి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో బుధవారం గురువారం రెండు రోజులు నిర్వహించిన మహానాడు దృశ్య వీక్షణం విజయవంతంగా ముగిసింది. రెండవ రోజు గురువారం సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శృతి దంపతులు హాజరైనారు. టిడిపి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి పురస్కరించుకొని ఆ మహానేతకు నివాళులు అర్పించారు, మహానాడు సంబరాలు పురస్కరించుకొని స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి జిందాబాద్ లతోహోరెత్తించారుఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి శృతి రెడ్డితమ తమ సందేశాలలో టిడిపి ఆవిర్భవించి 44 సంవత్సరాలు సందర్భంగా ఆ కుటుంబంఎన్ టి ఆర్చంద్రబాబు నాయుడు నారా లోకేష్ తో పాటుతమ కుటుంబం మూడు తరాలు ముచ్చటగా రాజకీయాలు నడిపినట్లు తెలిపారుమహిళలకు33% రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారునారా లోకేష్ ద్వారా పరిశ్రమలు రావడంతో పాటు లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారుసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శాసనసభ్యునిగా నియోజకవర్గంలో పారిశ్రామికవేత్తలను సమీకరించి అనేక కంపెనీల ద్వారా అభివృద్ధి నిర్వహిస్తున్నారని తెలిపారు.స్థానిక ఎన్నికలలో టిడిపి విజయం సాధించాలన్నారు 2029 లోముఖ్య మంత్రిగా తిరిగినారా చంద్రబాబు నాయుడు ను గెలిపించు కోవలసిన అవసరాన్ని గుర్తు చేశారు.

# విలుకానిపల్లికి""విలువ పెంచిన" వర్చువల్ మహానాడు దృశ్య వీక్షణం




### అత్యంత ప్రతిష్టగా నిర్వహించిన 3.4 క్లస్టర్ బాధ్యులు
### వీరబోయిన గంగాధర్
### వరిగొండ చిన బాబి రెడ్డి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 28

మండలంలోని విలుకానిపల్లి కళ్యాణ మండపంలో రెండు రోజులు నిర్వహించిన మహానాడు వర్చువల్ దృశ్య వీక్షణం విలుకానిపల్లి కి విలువ పెరగడంతో పాటు తోటపల్లి గూడూరు మండలం లో టిడిపిక్యాడర్ మరింత బలపడడం తో పాటు పార్టీ శ్రేణులు తమ ఐక్యతను చాటుకున్నాయి. 3.4క్లస్టర్ల బాధ్యులు వీరబోయిన గంగాధర్ కోడూరు శ్రీనివాసుల రెడ్డి (వరిగొండ చిన్న బాబిరెడ్డి) స్థానిక నేతలు కార్యకర్తలు సంపూర్ణ సహకారంతోవిజయవంతం చేయగలిగారు. నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన అన్ని వసతులు సమకూర్చి అందరి అభిమానం పొందారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మహానాడు లో చేసిన ప్రసంగం చివరి వరకు చూచి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రెండు రోజుల కార్యక్రమాలలో పార్టీ మండల అధ్యక్షులు కొణతం రఘు బాబు పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నెంజితేంద్ర టిడిపిరాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డిరాష్ట్ర నూర్ భాషా దూదేకుల సంఘం ఫైనాన్స్ కమిటీ సభ్యులుషేక్ అల్తాఫ్తోటపల్లి గూడూరు పేదూరు సొసైటీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డికోడూరు సాగునీటి సంఘం అధ్యక్షులుబాబు నాయుడు గూడూరు నారాయణసోమిరెడ్డి రేవంత్ రెడ్డి గోపిరెడ్డి వెంకటేశ్వర్లుగుడ్లూరు గోపాల్ నాయుడుచావా కోటయ్య నాయుడుచేవూరు శ్రీనివాసులుగుడ్లూరు వెంకయ్య నాయుడు చింతా సీతారామయ్యకంజి సాయిరాం కోమారి శ్రీనివాసులుభక్తాన్ని రామాంజనేయులుపామంజిరామకృష్ణ కంజి సుధాకర్ముత్యాల శ్రీనివాసులుకోడూరుమత్స్య గ్రామాల ప్రతి నిధులుఅధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు




కొయ్యలగూడెం స్వర్ణ సాగరం

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు తెలుగుజాతి గర్వించే నాయకుడు అన్న నందమూరి తారక రామారావు. 103 వ జయంతి సందర్భంగా కొయ్యలగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు జ్యేష్ఠ రామకృష్ణ కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలల తో నివాళులు అర్పించారు, అనంతరం రిక్షా కార్మికులకు, ఆటో డ్రైవర్ల కి తదితర ప్రయాణం చేసే పాదచారులకు డ్రింక్స్ అందివ్వడం జరిగింది,అనంతరం జ్యేష్ఠ రామకృష్ణ మాట్లాడుతూ,ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ పార్టీ బలోపేతానికి కార్యకర్తల అందరూ ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమం లో, రచూరి మదన్, కోడెల్లి వెంకటేష్, మువ్వా శ్రీను, కామేశ్వరావు, అంబికా స్టూడియో దుర్గారావు, డిస్కో టైలర్ కృష్ణ, మంద నాగేశ్వరావు, వీసం రంగా, కలపాల దుర్గారావు, కోడెల్లి అశోక్, కోడెల్లి రాజశేఖర్, మిరియాల రమేష్, యమ్. వి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు పలకలు పంపిణీ చేసిన జనసేన పార్టీ



వెంకటాచలం స్వర్ణ సాగరం మే28

నియోజకవర్గంలోని మనుబోలు సంగమేశ్వర గిరిజన కాలనీలో బుధవారం గిరిజన విద్యార్థులకు సర్వేపల్లి జనసేన పార్టీ సమన్వయ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు పలకలు పంపిణీ చేశారు. పలకల తో పాటు విద్యార్థులకు స్వీట్లు అందించారుగిరిజనులు బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరాలని కోరారు కూటమి ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధిని వివరించారు .ఈ కార్యక్రమంలో ఖాదర్ వలీ జాకీర్ పి మహేష్ పి సేనయ్య ఎస్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

# మనుబోలులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### - 150 మంది పేద మహిళలకు చీరల పంపిణీ



మనుబోలు, స్వర్ణసాగరం :

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు మనుబోలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన సేవా కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.సాని వెంకటరమణయ్య, చెరెడ్డి పద్మనాభ రెడ్డి, రాజ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ వేడుకల సందర్భంగా సామాజిక బాధ్యతను చాటుకుంటూ, నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. సుమారు 150 మంది మహిళలకు చీరలను అందజేయడం ద్వారా ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని తాము సేవా పథంలో పయనిస్తున్నామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోపూరు ధనంజయ రెడ్డి, చల్లగిరి చిట్టిబాబు, జితేందర్ గౌడ్, చల్లగల వేణు, పుట్ట మస్తాన్, తలారి రాజేందర్, చింతల రాజగోపాల్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# పూతలపట్టులో ఘనంగా బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు



పూతలపట్టు స్వర్ణ సాగరంమే 28

పూతలపట్టులో బక్రీద్ సందర్భంగా గురువారం ముస్లింలు ప్రార్థనలు చేశారు. శాంతి, సహనం, సౌభ్రాతత్వం కు ప్రతీకగా నిలిచిన బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ఎండి సౌకత్, రషీద్, కో ఆప్షన్ మెంబర్ ఖాదరవల్లి, గౌస్ భాష, మాబు భాష, ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# శ్రీ కరేశ్వర స్వామి దేవస్థానం భూములు వేలం పాటలు

### 62 ఎకరాల 62 సెంట్లు ....13 లక్షల38 వేల500
### గత సంవత్సరం కంటే ...3 లక్షల 50 వేలు
### తోటపల్లి గూడూరు గత సంవత్సరం కంటే రూ 3 లక్షల 50 వేలు ఆదాయం
### దేవస్థానం చైర్పర్సన్ మన్నెంనీలిమ వెల్లడి






తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే 28

మండల కేంద్రంలోని ఇసక పాలెం శ్రీకరేశ్వర స్వామి దేవస్థానం మాగాణిభూముల వేలం పాటలు గురువారం దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.మొత్తం ఈ ఆలయానికిసంబంధించి 62ఎకరాల 62సెంట్లకు గాను వేలం పాటలు నిర్వహించగా మొత్తం రూ38 లక్షల 13 వేలా500 కులీజు దారులు పాటలు పాడారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరంరూ 3 లక్షల 50 వేలు ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్పర్సన్ మన్నెంనీలిమ పేర్కొన్నారు.ఈ దేవస్థానం అభివృద్ధికి ఆలయ కమిటీ చిత్తశుద్ధితో పని చేస్తూ ముందుకు పోతుందని నీలిమ తెలిపారు

# జోహార్ నందమూరి తారక రామారావు

### మోతుకూరి సోమశేఖర్ నాయుడు



ఐరాల, స్వర్ణ సాగరం మే 28

జోహార్ నందమూరి తారక రామారావు అన్న దేవుడు మోతుకూరి సోమశేఖర్ నాయుడు. ఐరాల మండలం జోహార్ నందమూరి తారక రామారావు తెలుగుజాతి గర్వం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వెలిగే మహనీయుడు, తెరపై దేవుడిగా మెరిసి రాజకీయాల్లో ప్రజల కోసం పోరాడిన మహా వ్యక్తి ఎన్టీఆర్ పేరు ఒక చరిత్ర ఆయన అడుగులు ఒక సంచలనం ఆయన వారసత్వం ఒక ప్రేరణ, జోహార్ అన్న, మీ గర్జన ఆగిపోయిన మీ ప్రభంజనం ఎప్పటికీ ఆగదు అని తెలియజేసిన పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జై కన్స్ట్రక్షన్ అధినేత మోతుకూరి సోమశేఖర్ నాయుడు.

# మనుబోలు మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

– భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు



మనుబోలు, స్వర్ణ సాగరం :

మనుబోలు మండలవ్యాప్తంగా ముస్లీం సోదరులు బక్రీద్ (ఈద్–ఉల్–అజ్హా) పండుగను భక్తిశ్రద్ధలతో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మనుబోలు, వీరంపల్లి కొలనుకుదురు, మడమనూరు, కాగితాలపూరు గ్రామాల్లోని ఈద్గాలు, మసీదులు ప్రార్థనలతో సందడిగా మారాయి.ఈ సందర్భంగా ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పండుగ త్యాగాలకు ప్రతీక అని, దైవచింతనతో పాటు సమాజం పట్ల బాధ్యతను గుర్తుచేస్తుందని వారు పేర్కొన్నారు. ప్రతి ముస్లీం సోదరుడు తమ మొక్కులను తీర్చుకుంటూ, సంప్రదాయబద్ధంగా 'కుర్బానీ' నిర్వహించారు.నమాజ్ అనంతరం ముస్లీం సోదరులు ఒకరికొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, విద్యుత్ దీపాలంకరణలు పండుగ శోభను మరింత పెంచాయి. ఈ వేడుకల్లో స్థానిక ముస్లీం పెద్దలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని పండుగను భక్తిపూర్వకంగా జరుపుకున్నారు.

# డోర్నకల్లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



స్వర్ణసాగరం డోర్నకల్ మే 28

దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలను అయన అభిమాన సంఘ నాయకుడు బిక్కసాని రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. డోర్నకల్ పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్,వైస్ చైర్ పర్సన్ మాదా లావణ్య శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు..ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ 9 నెలల్లో రాజకీయ పార్టీ పెట్టి సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రారంభించి పేదలను ఆదుకున్నారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే కాదు, జాతీయ రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ చక్రం తిప్పారని చెప్పారు. ఆ మహనీయుడికి భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శీలం శ్రీనివాస్, తాళ్లూరి హనుమ, రావూరి మోహన్ రావు, వాంకుడోత్ వీరన్న ,గారె రమేష్, ఏపూరి రమణయ్య, కృష్ణ, బోడ హరి,రమేష్,ఎస్ వెంకటేశ్వర్లు,ఏపూరి కృష్ణ తదితరులు ఉన్నారు

# ఆత్మీయ ఆలింగనాలతో బక్రీద్ పండుగ పర్వదినం



రేణిగుంట స్వర్ణ సాగరం మే 28

రేణిగుంట పట్టణంలోని ఈద్గా మైదానంలో బక్రీద్ (ఈద్– ఉల్ –అజ్జహ) పండుగ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగాయి. పవిత్ర పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి పెద్ద సంఖ్యలో ఈద్గా మైదానానికి చేరుకున్నారు. మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిళ్ళ తోరణాల నడుమ ముస్లిం సోదరులందరూ క్రమశిక్షణతో వరుసల్లో నిలబడి ప్రత్యేక నమాజ్ (ప్రార్ధనలు) నిర్వహించారు. ఈ ప్రార్థనల్లో ప్రపంచ శాంతి సౌభ్రాతృత్వం వర్ధిల్లాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలు కలగాలని ప్రత్యేక దువా ప్రార్థన చేశారు. ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఈద్ ముబారక్ అంటూ ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ముస్లిం సమాజం అంతా ఏకతాటి పైకి వచ్చి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఉఘటనలు జరగకుండా స్థానిక యంత్రాంగం స్వచ్ఛంద సేవకులు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. రేణిగుంట మజీద్ – ఈ – ఆజం ఎక్స్ యూత్ మెంబర్స్ ఆధ్వర్యంలో చల్లటి పానీయాలు సమకూర్చారు, ఈ కార్యక్రమంలో మజీద్ – ఈ – ఆజం ఎక్స్ యూత్ మెంబర్స్ షేక్.మొహమ్మద్ షరీఫ్, యూసుఫ్, షాకీర్, ఖలీల్, అజీజ్, సద్దాం, రషీద్, బాబులు, సమీర్, మైను, షేక్ బిబి జాన్ తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర గిరిజన కాలనీ లో పిల్లలకి విద్య సామాగ్రి పంపిణీ చేసిన బొబ్బేపల్లి

మనుబోలు, స్వర్ణ సాగరం:

సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు మండలం బద్వేల్ క్రాస్ రోడ్డు దగ్గర ఉన్నటువంటి సంగమేశ్వర గిరిజన కాలనీ నందు గురువారం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగున ఉన్న గిరిజనులకు అండగా జనసేన పార్టీ ఎప్పుడూ ఉంటుంది పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా మేమంతా కూడా పేద గిరిజనులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తూ అక్కడ కాలనీలో ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం పరిష్కరించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాం. అందులో భాగంగా ప్రతి ఒక్క బిడ్డకి విద్యను అందించేలా కృషి చేస్తాం ప్రతి ఒక్కరు కూడా బాగా చదువుకోవాలి ఉన్నత స్థాయికి రావాలనేటువంటి ఆలోచనతో పేద గిరిజన బిడ్డలందరికి కూడా స్లేట్స్ పెన్సిల్స్ మరియు బిస్కెట్స్ పంపిణీ చేయడం జరుగుతుంది. ఆదే విధంగా రాబోయే రోజులో సర్వేపల్లి నియోజకవర్గం లో ప్రతి గిరిజన కాలనీలో మౌలిక వసతులను ఏర్పాటు చేసే విధంగా మా వంతు మేము కృషి చేస్తామని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాం... చదువుకున్న ప్రతి మేధావి బడికి వెళ్లి ప్రతిజ్ఞ చేస్తారు అందులో భారతదేశం నా మాతృభూమి భారతీయులందరు నా సహోదరులు అనేటువంటి విషయాన్ని విస్మరించి ఈరోజు చాలామంది వ్యక్తిగత విమర్శలు చేస్తూ మాట్లాడుతున్నారు వాళ్ళందరికీ కూడా నేను ఒకటే తెలియజేస్తావున్నా పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి ఎవరికీ లేదు పవన్ కళ్యాణ్ ని వ్యక్తిగతంగా మాట్లాడే ముందు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోండి పవన్ కళ్యాణ్ ని మీ ఇష్టానుసారంగా మాట్లాడితే మాత్రం ఉపేక్షించం ఎవర్ని కూడా వదిలిపెట్టే ప్రసక్తి ఉండదని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాం. నోరు అదుపులో లేకపోతే అదుపు చేయడం కూడా మాకు తెలుసు మా అధినేత పవన్ కళ్యాణ్ మాకు సంస్కారం నేర్పించాడు ఆ సంస్కారం మమ్మల్ని అన్ని విధాల ఆపుతా ఉంది లేదంటే మేము కూడా మాట్లాడే హక్కు మాకు ఉంది కాబట్టి ఇష్టానుసారంగా వ్యక్తిగత విమర్శలు చేయడంలో ఎక్కడ కూడా వెనకడుగు వేయశీ ఈ విషయం గుర్తు పెట్టుకొని నోరు అదుపులో పెట్టుకోవాలని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. భారతదేశానికి స్వతంత్రం తీసుకు వచ్చింది ఒక్క రాష్ట్రం వాళ్ళు కాదు అందరూ అన్ని రాష్ట్రాల వారు అన్ని కులాల వారు అన్ని మతాలవారు పోరాటం చేస్తేనే మనకు స్వతంత్రం వచ్చింది ఈ విషయం గుర్తు పెట్టుకొని నడుచుకోండి. ఈ కార్యక్రమంలో స్థానికులు ఖాదర్వల్లి ,జాకీర్, నేటి సంఘం నెంబర్ పెనుబక మహేష్, పిడూరి శీనయ్య, వెంకటాచల మండల కార్యదర్శి సందూరు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మహానాడు

## కార్యకర్తలలో ఉత్సాహం నింపేందుకు దోహదందేశం ఇన్చార్జి రామరాజు

నరసాపురం:

నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రెండవ రోజు నిర్వహించిన వర్చువల్ డిజిటల్ మహానాడు సభలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో రెండు రోజులు నిర్వహించిన మినీ మహానాడు గురువారం సాయంత్రం ముగిసింది. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మహానాడు కార్యక్రమంలో పాల్గొని, ప్రవేశపెట్టిన పలు కీలక తీర్మానాలను నియోజకవర్గం తరపున బలపరిచారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ --- "తెలుగుదేశం పార్టీకి పునాది వేసిన మహానేత ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా నిర్వహిస్తున్న వర్చువల్ డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని నరసాపురం నియోజకవర్గంలో విజయవంతంగా నిర్వహించడం ఎంతో ఆనందంగాఉందన్నారు.పార్టీ శ్రేణులందరూ ఎంతో ఉత్సా హంతో పాల్గొని మహానాడు విజ యానికి సహకరించడం అభినంద`నీయం" అని పేర్కొన్నారు.ఈ కార్య క్రమం లో రాష్ట్ర మత్స్యకాం`అబి. వృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్ది రాజు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి నరసాపురం మహానాడు కార్యకలాపాల అబ్జర్వర్ దాసరి చంద్రశేషు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి నరసింహారావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కోలచన శ్రీ పద్మ, పెంద్ర శ్రీనివాస్ వివిధ హో దాల్లో ఉన్న నాయకులు, కార్య కర్తలు,ఎన్టీఆర్తెలుగుదేశంపార్టీ అభిమానులుపెద్దఎత్తున పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ ఆంధ్రుల ఆరాధ్య దైవం

## ఎన్టీఆర్ ఆశయాలే తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకం పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్

పూతల పట్టు స్వర్ణ సాగరం మే 28




తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి మహానటుడు నందమూరి తారక రామారావు103వ జయంతి సందర్భంగా ఎగువ పాలకురు గ్రామ మునందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం ఒక నాయకుడు కాదు తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతి గాని అన్నారు ఆంధ్రుల ఆరాధ్య దైవం తెలుగు వాడి దిగువకు స్వాభిమానానికి చిరునామాన్ని కొనియాడారు. తెలుగు ప్రజల ఆరాధ్యుడు విశ్వవిఖ్యాతుడు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కారణజన్ముడు అన్నారు అదేవిధంగా రెండు రోజులుగా మినీ మహానాడు అతి వైభవంగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువరాజు నాయుడు మండల కన్వీనర్ దొరబాబు గోపి. చంద్రమౌళి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మనుబోలుకు చేరుకున్న భారతీయ అల్ట్రా-మారథాన్ రన్నర్ సూఫియా

– భారతదేశాన్ని చుట్టి రావటమే లక్ష్యం

మనుబోలు, స్వర్ణ సాగరం:





భారతదేశాన్ని పరిగెత్తుకుంటూ వెళ్లి చుట్టి రావడమే తన లక్ష్యమని ప్రసిద్ధ భారతీయ అల్ట్రా–మారథాన్ రన్నర్ సూఫియా తెలిపారు. కన్యాకుమారి నుంచి కారకోరం వరకు పరుగెత్తుకుంటూ వెళుతూ మనుబోలుకు బుధవారం చేరుకుంది. ఆమె మాట్లాడుతూ తన ఊరు రాజస్థాన్లోని అజ్మీర్ అని తెలిపారు. రన్నింగ్ కెరీర్లో పలు గిన్నిస్ రికార్డులు కూడా ఉన్నాయన్నారు. 2019లో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి' వరకు (సుమారు 4 వేల కిలోమీటర్ల దూరాన్ని) వేగంగా పరిగెత్తిన మహిళా రన్నర్గా మొదటి గిన్నిస్ రికార్డును సాధించానన్నారు.ముంబయి, ఢిల్లీ, కలకత్తా,చెన్నై.. వంటి నాలుగు ప్రధాన నగరాల్ని కలిపే స్వర్ణ చతుర్భుజి రహదా ని 2021లో చుట్టేసింది. సుమారు 6002 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారిని 110 రోజుల 23 గంటల 24 నిమిషాల్లో పరిగెత్తి.. అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన మహిళగా గిన్నిస్ పుటల్లోకి ఎక్కింది. ఇక తాజాగా మరో గిన్నిస్ రికార్డు ఆమె సొంతమైంది. హిమాలయ పర్వతాల్లోని ఐదు ఎత్తైన పర్వత మార్గాల్లో సుమారు 480 కిలోమీటర్ల నిర్దేశిత దూరాన్ని సుమారు వంద గంటల్లో పరిగెత్తాలన్నది లక్ష్యం. కానీ 98 గంటల 27 నిమిషాల్లోనే లక్ష్యాన్ని పూర్తిచేసి 2023లో ఈ ఘనత సాధించింది. ఇప్పటికే ఐదు గిన్నిస్ రికార్డుల సాధించినట్లుగా ఆమె తెలిపారు. భారతదేశాన్ని చుట్టి రావటమే తన లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా కన్యాకుమారి నుంచి చైనా సరిహద్దులోని లడక్ ప్రాంతంలోని కారకోరం వరకు 4000 కిలోమీటర్లు పరుగెత్తుటే లక్ష్యంగా ఆరవ గిన్నిస్ రికార్డును సాధించుటకు సిద్ధంగా ఉన్నానన్నారు.

స్వర్ణసాగరం



# బంగారుపాళ్యం మండలంలో రెండవ రోజు మహానాడు కార్యక్రమం ఆట పాటలతో ముగింపు









బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. మే 28

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు రెండవ రోజు పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమం క్లస్టర్– 7 నందు జరిగిన మహానాడు సభకు పూతలపట్టు నియోజవర్గ శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు పంచిపెట్టి సంబరాలు చేసుకోవడం జరిగినది ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ మాట్లాడుతూ బంగారుపాళ్యం మండలంలో మూడు క్లస్టర్ లు మహానాడు కార్యక్రమం విజయవంతం గా నిర్వహించినందుకు మోహన్ నాయుడు, రమేష్,కోకా ప్రకాష్ నాయుడు బూత్ ఇంచార్జి లకు, గ్రామ కమిటీ అధ్యక్షులు కు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పేరు పేరున అభినందనలు తెలిపారు అనంతరం పార్టీ శ్రేణులను కార్యకర్తలను ఉద్దేశించి 44 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ గురించి జాతీయ టిడిపి పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగు ప్రజల అభివృద్ధి కోసం, ప్రజల జీవన విధానం మెరుగు పడడం కోసం చేసిన సేవలను, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో తీసుకువచ్చిన అనేక సంస్కరణలు, పెను మార్పుల గురించి తెలుగు రాష్ట్రాల ప్రజల అభివృద్ధి కోసం అభివృద్ధి కోసం సమాజాభివృద్ధి కోసం చేసిన సేవలు గురించి వివరించారు ఈ మహానాడు కార్యక్రమంలో బంగారుపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఎన్ పి ధరణి ప్రసాద్,రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జయచంద్ర నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్,చిత్తూరు జిల్లా బిసి ఈడిగ సాధికారిక సంస్థ అధ్యక్షులు బుసా నాగరాజు గౌడ్,లోకనాథ నాయుడు, హేమచంద్ర నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ నాయుడు,రమేష్,కుప్పాల మురళి,కోకా ప్రకాష్ నాయుడు, కోదండ యాదవ్,రాధా కృష్ణ,కొండేటి శివ,బాలకృష్ణ నాయుడు, నాగరాజు నాయుడు,సుబ్రహ్మణ్యం నాయుడు,కిరమంద శ్రీనివాసులు, జిల్లా పార్టీ కార్యదర్శి పుల్లూరురవి, మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు బి కె గిరిబాబు, యూనిట్ ఇంచార్జ్ లు టికే హరిబాబు,గిరిబాబు, పార్టీ సీనియర్ నాయకులు నీరజక్షులు గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటాచలపతి, తుంబ మాజీ సర్పంచ్ ఉషశ్రీ, తుంబ కొత్తచెరువు ఆయకట్టు చైర్మన్ మురళీమోహన్, మండల ఐటీ సెల్ అధ్యక్షులు దొరబాబు, 11 గ్రామాల బూత్ ఇన్చార్జిలు రాజమాణిక్యం, గురుస్వామి యాదవ్, జైపాల్, కవిత, వాసు, లవ కుమార్, మాజీ సర్పంచ్ ప్రకాష్, రాధిక, శ్రీనివాసులు నాయుడు,11 గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు అభిరామ్, దూర్వాసులు, మధుబాబు, సోమేష్, బాలాజీ, వేణుగోపాల్ నాయుడు, బుజ్జి నాయుడు, రవి నాయుడు, సోషల్ మీడియా వింగ్ లీడర్ నితీష్,సంక్రాతి పల్లి హరి,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు రైతులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మడమనూరులో ఘనంగా మహానాడు

– సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

మనుబోలు, స్వర్ణ సాగరం :



మా కుటుంబం నందమూరి కుటుంబంతో కలిసి పనిచేయడం మా అదృష్టమని సర్వేపల్లి సమన్వయకర్త సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు కార్యక్రమం విచ్చేసి ఆయన ఇక్కడ స్వర్గీయ కీర్తిశేషులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతిలో పాల్గొని అక్కడ జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని అన్న ఎన్టీఆర్ కాపాడి ఎనిమిది నెలలోనే తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి తెచ్చిన ఘనత అన్న నందమూరి తారక రామారావుకి చెల్లిందని సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కితాబు నిచ్చారు. ఎన్నో సంస్కరణలు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసిన మహానుభావుడు ఎన్టీ రామారావు అని పొగిడారు. పెన్షన్లు పెట్టింది అన్న ఎన్టీఆర్ అని చెప్పారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కితాభినిచ్చారు. యువ నాయకుడు నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేకమైన కొత్త పరిశ్రమలు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు.. సర్వేపల్లి పరిశీలకులు జన్ని రమణయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతర శ్రమజీవని తెలిపారు. కార్యకర్తలకు నాయకులకు మంత్రి నారా లోకేష్ మంచి నాయకుడు అనే కితాబుఇచ్చారు. రాబోయే ఎన్నికలలో సర్పంచులు జడ్పీటీసీలు తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు పొరపాట్లు ఉంటే సరిచేసుకుందామని సర్దుకుని అందరం తెలుగుదేశం పార్టీ విజయాన్ని కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మడమనూరు గ్రామంలో మహానాడు జరిపించేందుకు చెర్లోపల్లి నుండి వడ్లపూడి వరకు క్లస్టర్ గా మహానాడు చేసుకుంటున్నామని టీడీపీ కార్యదర్శి నూనె లక్ష్మయ్యచెప్పారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన 44 సంవత్సరాలు అయిందని పార్టీ అంచలంచలుగా జిల్లాల్లో రాష్ట్రంలో దేశంలో పార్టీ అభివృద్ధి చెందిందని నూనె లక్ష్మయ్య తెలిపారు. ఎన్టీ రామారావు ఒక చరిత్రని చంద్రబాబు నాయుడు వర్తమానమని లోకేష్ భవిష్యత్తు అని లక్ష్మయ్య యాదవ్ కొనియాడారు. క్వాంటం ప్రాజెక్టు అనేక పరిశ్రమలకు మంత్రి లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషి అమోఘం అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ప్రముఖ సినీ యాక్టర్ నందమూరి తారక రామారావు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఇచ్చిన ఘనత ఒక అన్నగారికే చెల్లిందన్నారు. మడమనూరులో జరిగిన మహానాడులో కార్యకర్తలు కష్టపడి శ్రమకు ఓర్చి జయప్రదం చేశారని చెప్పారు. బుధవారం ఉదయాన ఉన్న ఫలంగా వీచిన గాలికి షామియానాలు పడిపోయినా కార్యకర్తలు ఎక్కడ కృంగిపోకుండా కష్టపడి పని చేసి మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేశారని వారిని అభినందించారు మహానాడు కార్యక్రమానికి విచ్చేసిన సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శృతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. అలాగే క్లస్టర్ గ్రామాల్లోని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా లక్ష్మయ్య ధన్యవాదాలు చెప్పారు. కనుపూరు కాల్వ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వద్దినేని మస్తాన్ నాయుడు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ 1982లో పార్టీని స్థాపించి 83లో అధికారంలోకి తీసుకు వచ్చాడని తెలుగుదేశం పార్టీ రాజకీయం నేర్పించిన ఘనత ఆయనకే చెల్లిందన్నారు. అప్పట్లో ప్రజలు ఎవరికి ఓటు వేస్తున్నారు ఎందుకు వేస్తున్నారు తెలియని పరిస్థితిలో ఎన్టి రామారావు వచ్చి రాజకీయంలో సమూలమైన మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజలకు రాజకీయం నేర్పించింది అన్న ఎన్టీఆర్ అని తెలిపారు ఎప్పటికీ ఎన్టీఆర్ ను మర్చిపోవద్దని కోరారు ఇప్పుడు రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు లోకేష్ పరిపాలన అద్భుతంగా ఉందని కితాబు ఇచ్చారు. అనంతరం యువనేత పొట్టేలు ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో ఎమర్జెన్సీ ని మరిపించిందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో ప్రశాంత వాతావరణ నెలపొందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమకార్యక్రమాలు చేయమని చెబుతున్నాడని పార్టీలకతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రసాద్ తెలిపారు. వైసీపీ పార్టీలో క్రమశిక్షణ నిబద్ధత సిద్ధాంతం లేదని ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని పొట్టేలు ప్రసాద్ విమర్శించారు. తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ పార్టీ నాయకులు కొడతా విజయ మాట్లాడుతూ మడనూరు గ్రామంలో అనేకమంది తెలుగుదేశం పార్టీ మీద అభిమానంతో మనస్పూర్తిగా కష్టపడి పని చేసి మహానాడు జయప్రదం చేశారని తెలిపారు. ఇక్కడ అభ్యుదయ భావాలు ఉన్న యువకులు ఉన్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో క 400 ఓట్లు మడమనూరులో భారీ మెజార్టీ వచ్చింది అని గుర్తు చేశారు. నాయకులు కార్యకర్తలతో పని లేకుండా పార్టీ మీద అభిమానంతో స్వచ్ఛందంగా ఇక్కడ గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ ఆదరిస్తారని వారందరికీ పేరుపేరునా విజయ్ ధన్యవాదాలు చెప్పారు. ఏదైనా పొరపాట్లు ఉంటే డైరెక్ట్ గా మమ్మల్ని అడగొచ్చువచ్చని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని విజయ విజ్ఞప్తి చేశారు. అన్న ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో మేమంతా ఉండటం చాలా సంతోషంగా ఉందని విజయం చెప్పారు. మడమనూరు గ్రామంలో మహానాడు జయప్రదం కి కృషి చేసి కష్టపడి పనిచేసిన టిడిపి కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. మహానాడు హైబ్రిడ్ విధానంలో మడమనూరులో జరుపుకోవడానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఆవశ్యకతను గుర్తించుకోవాలని ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సభలో జట్ల కొండూరు మాజీ సర్పంచ్ వి.భాస్కర్ రెడ్డి ప్రసంగించారు. తాను తనకున్న ఇబ్బందుల వల్ల వై. కా. పా పార్టీలోకి వెళ్ళవలసి వచ్చిందని తన వివరణ ఇచ్చారు. ముందుగా తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి సర్వేపల్లి సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి ఆయన సతీమణి శృతి రెడ్డి విచ్చేశారు వాళ్లకు ఏ దేశం పార్టీ జిల్లా కార్యదర్శి యూనియన్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు చేసిన వాళ్ళు నేర్పించారు. స్వర్గీయ కీర్తిశేషులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ఆయనకు నివాళులర్పించారు. చెర్లోపల్లి నుండి వడ్లపూడి వరకు ఉన్న గ్రామాలు బండేపల్లి జడ్లకొండూరు వీరంపల్లి అక్కంపేట రాజోలపాడు గొట్లపాలెం వడ్లపూడి కొమ్మలపూడి ముద్దుమూడి చెరుకుమూడి గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ సభ్యత్వ ఐడెంటిఫికేషన్ కార్డులతో మహానాడులో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో మడమనూరు టీడీపీ నాయకులు ఉడతా విజయ్. చెమిర్తి సుధీర్. మాసూం సాహెబ్ ఉడతా మధు ఇరగరాజు శ్రీనివాసులు గుమ్మా రవి ఏ. శరత్ బాబు గుమ్మా సురేష్. సుబ్రహ్మణ్యం . జట్ల కొండూరు నీటిసంఘ అధ్యక్షులు ఏలూరు కోదండరామిరెడ్డి. కనుపూరు కాలవ ప్రాజెక్టు డైరెక్టర్ వర్ధవినేని మస్తాన్ నాయుడు,పూండ్ల రామ్మోహన్ రెడ్డి. కలిగి వేణుగోపాల్ రెడ్డి పొన్నూరు అశోక్. మన్నెమాల ఆదిప రెడ్డి. దనేకుల రఘు రామానాయుడు. దగ్గవోలు రామిరెడ్డి. మన్నారపు రఘు రామయ్య. ఏళ్ల యానాది నాయుడు. దొడ్డపునేని రామానాయుడు. ఉడత మస్తానయ్య ఉడత రవి.రఘు. రమణయ్య. తదితరులు పాల్గొన్నారు.

# చిట్వేలి లో ఘనంగా బక్రీద్ వేడుకలు

శాంతి ఐక్యత కోసం ప్రత్యేక ప్రార్థనలు





స్వర్ణ సాగరం, చిట్వేలి

గురువారం రోజు బక్రీద్ పండుగ పురస్కరించుకొని చిట్వేలి లోని ముస్లిం సోదరులందరూ సంప్రదాయ దుస్తులను ధరించి ఈద్గా వద్దకు ఉదయం ఎనిమిది గంటలకు చేరుకొని బక్రీదు పండుగ ప్రార్థనలు నిర్వహించారు,అనంతరం ఇమామ్ ప్రసంగిస్తు ప్రవక్త ఇబ్రహీం (అలైహిసలామ్) ఇస్మాయిల్ (అలైహిసలామ్) త్యాగాలను గుర్తు చేశారు, విధేయత, సహనం, నిజాయితీ, ముస్లిం ల ప్రధాన లక్షణాలని తెలిపారు, ముస్లిం క్యాలెండర్ చంద్రుడి గమనం ఆధారంగా సాగుతుంది. ముస్లిం క్యాలెండర్ లోని చివరి మాసమైన ధు అల్ –హిజహ్ పదో రోజున ఈద్ అల్ అద్హను జరుపుకుంటారు. ఇదే సమయం లొ హజ్ యాత్ర కూడా జరుగుతుంది అని, ఈ సందర్భంగా పండుగ విశిష్టత గురించి తెలియచేసారు,త్యాగాన్ని క్షమను గుర్తు చేస్తూ, స్వార్థాన్ని త్యజించాలన్నదే, బక్రీద్ మనకు ఇచ్చే సందేశం. శాంతి, సామరస్యాలతో సమస్త మానవాళి సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ముస్లిం సోదరులు ప్రార్ధనలు నిర్వహిస్తారు. ఆ తర్వాత కుర్బానీ పేరుతో తమ శక్తి మేర ఖుర్బానీ ఇస్తారు కుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం త్యాగం అనే అర్థాలు ఉన్నాయి, కుర్బానీ ఇవ్వడానికి హజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణంగా భావిస్తారని తెలిపారు,చివరగా ప్రపంచ శాంతి, ఐక్యత కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేసారు,.

# ఎన్. టి. రామారావు103వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో ఘన నివాళులు



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి: కోట్లాది మంది తెలుగువారి గుండెల్లో అన్నగా, ఆరాధ్య దైవంగా నిలిచి అన్నార్తుల ఆకలి తీర్చిన గొప్ప మానవతావాది ఎన్. టి. రామారావు గారని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ కొనియాడారు.తెలుగునాట తిరుగులేని ప్రజానాయకుడు, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా నిలిచిన మహాశక్తి అయిన అన్న ఎన్టీఆర్ గారి 103వ జయంతి సందర్భంగా ఈరోజు శ్రీకాళహస్తి పట్టణంలోని బేరివారి మండపం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు.భారతదేశ చరిత్రలోనే మహిళా సాధికారతకు పెద్దపీట వేసిన మహనీయుడు అన్న ఎన్టీఆర్ అని, దేశంలో తొలిసారిగా మహిళలకు తండ్రి ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానేతగా ఆయన సేవలను గుర్తు చేశారు.సంక్షేమ పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చి ప్రతి పేదవాడికి కూడు, గుడ్డ, గూడు అందించిన సంస్కరణల రూపశిల్పి, రాజకీయాలకు ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా మార్చిన దార్శనికుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నల్ రవి, గెడిపూడి విజయకుమార్, డా. ఎం. ఉమేష్ రావు, వజ్రం కిషోర్, కాసరం రమేష్, నాగమల్లి దుర్గాప్రసాద్, వినయ్, కె.వి. ప్రతాప్, కోట చంద్రశేఖర్, పూల శేఖర్, రెడ్డి, రాకేష్, కృష్ణమూర్తి, రమేష్, సులేమాన్, శివ, శంకరయ్య, కిరణ్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్పల్లి క్లస్టర్--6 ఆధ్వర్యంలో మహానాడు--2026

రెండవ రోజు కార్యక్రమాలు

ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ




స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని మహానాడు--2026 రెండవ రోజు కార్యక్రమాలను తిరుపతి ఎంఆర్పల్లి సీతమ్మ నగర్‌లో క్లస్టర్--6 ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని క్లస్టర్ ఇన్‌చార్జ్ సూరా సుధాకర్ రెడ్డి, కో–క్లస్టర్ ఇన్‌చార్జ్ కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన్నూరు సుగుణమ్మ, తుడా చైర్మన్ మరియు తెలుగు దేశం పార్టీ తిరుపతి జిల్లా జనరల్ సెక్రటరీ డాలర్ దివాకర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు.అలాగే ఎంఆర్పల్లి 19, 20, 21, 22 డివిజన్లకు చెందిన వార్డ్ అధ్యక్షులు, యూనిట్ ఇన్‌చార్జులు, జనరల్ సెక్రటరీలు, వార్డ్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు మరియు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా ఎన్. టి. రామారావు ఆశయాలు, తెలుగు దేశం పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లో మరింత విస్తరించాలనే సంకల్పాన్ని నాయకులు వ్యక్తం చేశారు

## పార్టీని బూత్ స్థాయి నుండి బోలోపేతం చేస్తా

### తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్ చార్జ్ గా సిద్దులయ్య నాయుడు



పెళ్లకూరు స్వర్ణ సాగరం మే 28.

తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జిగా దిగుచావాలి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నేత నేలవల్లి సిద్దులయ్య నాయుడు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తామని నూతనంగా పదవి దక్కించుకున్న టీడీపీ క్లస్టర్ ఇన్ చార్జి సిద్దులయ్య నాయుడు అన్నారు. మండలంలోని దిగువ చావాలి గ్రామానికి చెందిన సిద్దులయ్య నాయుడు పార్టీలో తీర్థం పుచ్చుకున్నప్పుడు నుండి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ తన దైన శైలిలో అందరి మన్నలు పొందుతూ పార్టీలో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తను టీడీపీ గుర్తిస్తుందనడానికి సిద్దులయ్య నిదర్శనం. తన నియమానికి కృషి చేసిన సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యంకు, మండల నాయకులకు అయన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ క్షేత్ర స్థాయి పరిధిలోని ప్రతి ఓటరును, కార్యకర్తను సమన్వయం చేస్తూ ప్రత్యేక కమిటీలను ఏర్పాటుచేసి రానున్న ఎన్నికలకు సర్వం సిద్ధం చేసే క్రమంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతామన్నారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు మరియు తొలగింపులను నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి స్థానిక నాయకత్వంతో కలిసి కృషి చేస్తామన్నారు. పార్టీ కార్యక్రమాలు, శిక్షణ తరగతులు, మరియు విస్తృత ప్రచారాలను క్లస్టర్ స్థాయిలో విజయవంతంగా అమలు చేస్తామన్నారు. యూనిట్ ఇంఛార్జిలు, బూత్ స్థాయి కార్యకర్తలకు, నియోజకవర్గ స్థాయి నాయకత్వానికి మధ్య వారధిగా వ్యవహరించి పార్టీని ముందుకు తీసుకెళ్తామన్నారు. అదేవిదంగా నూతనంగా పదవి లభించిన సిద్దులయ్య నాయుడును పలువురు నాయకులు అభినందనలు తెలియచేశారు.

## సాయిబాబాకు పూజలు

### ఉభయకర్తలుగా మన్నూరు చంటి



స్వర్ణ సాగరం ఓజిలి మే 28:

మానమాల సాయిబాబా మందిరంలో మందిర నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు సాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడాహారతి సాయినాథుని మేల్కొల్పి కాగడాహారతితో పూజలను ప్రారంభించారు. ఆలయ శాశ్వితనిర్మాణ కర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన రెడ్డి గోత్ర నామాలపై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబాకు అభిషేకాలు, హారతులు పట్టి వినాయకస్వామి, దత్తాత్రేయ స్వామి, శివునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయినాథుని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. గ్రామానికి చెందిన మన్నూరు చంటి దంపతులు ఉభయకర్తలగా వ్యవహరించి నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. సాయంత్రం దూఫ్ హరతితో సాయినాథుని కి పూజలు చేశారు. రాత్రి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సేజ్ హారతి నిర్వహించి భక్తులకు సాయిబాబా దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

## శ్రీ షిరిడి సాయిబాబా కు ప్రత్యేక పూజలు



మనుబోలు,స్వర్ణ సాగరం :

మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు. అర్చకులు శశికుమార్ శర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామ వాస్తవ్యులు మిద్దింటి గోపిఆనంద్ రెడ్డి, కృష్ణవేణి దంపతులు కుమారుడు జస్వంత్ రెడ్డి వీరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రెండవ రోజు అట్టహాసంగా జరిగిన మహానాడు కార్యక్రమం.



నాగలాపురం –స్వర్ణ సాగరం, మే 28:

తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని ఈసారి హైబ్రిడ్ మోడ్లో నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు పార్టీ అధినాయకత్వం క్లస్టర్ స్థాయిలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహించాలని ఆయా క్లస్టర్ ఇన్చార్జిలకు,మండల అధ్యక్షులకు దిశా నిర్దేశం చేసింది.ఇందులో భాగంగానే గురువారం నాగలాపురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు టీజేబి ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు వద్ద ఉన్న అనుగ్రహ కల్యాణ మండపంలో మహానాడు కార్యక్రమం వర్చువల్ విధానంలో నిర్వహించారు.ఈ నేపథ్యంలో వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్క్రీన్స్ ద్వారా మంగళగిరిలో ప్రారంభమైన రెండవ రోజు మహానాడు కార్యక్రమాలను కార్యకర్తలు నేతలు తిలకించారు.అంతకుమునుపు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 103 వ జన్మదిన సందర్భంగా మండల అధ్యక్షుడు టీజేబి ప్రణీత్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి,కేక్ కట్ చేసి,అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్థిబాన్, టి.జే.బాలాజీ,సుబ్రహ్మణ్యం రాజు, శ్రీనివాస యాదవ్, షామీఉల్లా, ఎం.డి.కుమార్,వెంకటేష్,మండేలా, రుద్రయ్య,మాతయ్య,నాగరాజు,నరేంద్ర,పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి టిడిపి కే సాధ్యం

### రాజధాని అమరావతి నిర్మాణం కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి

### ఘనంగా ఓజిలిలో రెండవ రోజు వర్చువల్ మహానాడు



స్వర్ణ సాగరం ఓజిలి మే 28:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి టిడిపి సాధ్యమవుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, ఓజిలి క్లస్టర్ ఇంచార్జి కంకణాల సత్య వరప్రసాదరావు అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు పెద్దపరియ క్రాస్ రోడ్ వద్ద ఉన్న శివంతి ఆదిత్య స్పోర్ట్స్ అకాడమీ ప్రాంగణంలో వర్చువల్ రెండవ రోజు మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పార్టీ అధ్యక్షుడు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ నిర్వహించారు. మహానాడు రెండవ రోజు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, దేశం పార్టీ రాష్ట్ర నాయకుల ప్రసంగాలను వర్చువల్ గా బిగ్ స్క్రీన్ ద్వారా మండల నాయకులు వీక్షణ చేశారు. అనంతరం ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకుల అందరితో కలిసి సమిష్టి నిర్ణయంగా ఐదు రకాల తీర్మానాలను ప్రతిపాదనలు చేసి జిల్లా, పార్టీ రాష్ట్ర పార్టీ కార్యాలయాలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ ఓజిలి మండలంలో మహానాడు కార్యక్రమం రెండురోజులు పాటు విజయవంతం చేసినందుకు అన్ని గ్రామ పంచాయతీల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎన్నికల తర్వాత రూపొందించిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను తయారు చేస్తూ వారిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు చిత్రపటం కు తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులర్పించారు. అనంతరం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మహానాడు సంబంధించి పలు విషయాలను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, కురుగొండ పిఏసిఎస్ అధ్యక్షుడు ధారా అంకయ్య, మండల ఉపాధ్యక్షుడు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, ప్రధాన కార్యదర్శి కార్తీక్ రాజు, మహిళా అధ్యక్షురాలు కూచివాడ పవిత్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు కంకణాల సత్య వరప్రసాదరావు, పాదర్తి ప్రకాష్ నాయుడు, నాయుడుపేట ఏం సి డైరెక్టర్ కాటూరు కోటేశ్వరరావు, సాగునీటి సంఘం అధ్యక్షుడు పాదర్తి కిరణ్ నాయుడు, ముమ్మాయపాలెం సాగునీటి సంఘం అధ్యక్షుడు రావుల భాస్కర్ గౌడ్, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ ఖలీల్ భాషా, నాయకులు మాజీ సర్పంచ్ రాయపాటి సతీష్ నాయుడు, మస్తాన్ రెడ్డి, కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, కీర్తిపాటి అర్జున్ రాజు, మహిళా ఉపాధ్యక్షురాలు ప్రసూనమ్మ, దాసర నిరంజన్, ముసులూరు శ్రీనివాసులు, పాల్చూరు అమరేంద్ర యాదవ్, వెంకటేష్ యాదవ్, వంకాయల మధుసూదన్ యాదవ్, యాళ్ళ వినోద్ కుమార్ నాయుడు, మురళి, పరంధామరాజు, అల్లా బక్షు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చేని వెంకటేష్, రాగిమణి, పద్మమ్మ, సుధాకర్ రెడ్డి, గోపాలయ్య, అట్ల మల్లికార్జున యాదవ్, రామచంద్రయ్య, గుణ, శంకర్ రాజు, మళ్లీ మోహన్, మస్తాన్ రెడ్డి, కూచివాడ సాయి చరణ్ రెడ్డి, నాగయ్య, కలిశెట్టి నారాయణ, చిలమానుచేను గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎల్లం రాజు మధుశేఖర్ రాజు, కొండూరు కోటేశ్వరరాజు, మల్లికార్జున రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు 'భారతత్న' ఇవ్వాలి.

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పిలుపు..



కోవూరు, స్వర్ణ సాగరం, మే 28:

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచస్థాయిలో చాటిచెప్పిన గొప్ప మహనీయుడు నందమూరి తారకరామారావు అని, ఆయనకు 'భారతరత్న' పురస్కారం ఇవ్వాలని పొలిట్‌బ్యూరో సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. బుచ్చిరెడ్డిపాళెంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో భాగంగా రెండో రోజైన గురువారం కోవూరు నియోజకవర్గంలో 11 క్లస్టర్లలో నాయకులు, కార్యకర్తలు ఘనవిజయం చేశారు.

అమరావతిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌బాబు ప్రసంగాలకు కార్యకర్తల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. రికార్డుస్థాయిలో కోవూరు నియోజకవర్గంలో 11 క్లస్టర్లలో గొప్పస్పందన లభించిందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన కేవలం 9 నెలల్లోనే ప్రభంజనం సృష్టించి, అధికారాన్ని కైవసం చేసుకుని ప్రజాస్వామ్య చరిత్రలోనే సరికొత్త అధ్యాయాన్ని లిఖించారని కొనియాడారు.

**అభివృద్ధి పథంలో రాష్ట్రం..**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్‌తో పార్టీని అద్భుతంగా ముందుకు తీసుకెళ్తున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశాంతిరెడ్డి తెలిపారు. ఆయన బ్రాండ్ చూసే ఆంధ్రప్రదేశ్‌కు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. విద్యాశాఖమంత్రి నారా లోకేష్ బాబు కార్యకర్తలకు, యువతకు దిశానిర్దేశం చేయడం, అభివృద్ధిబాట పట్టిస్తున్నారన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలో సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, పార్టీపట్టణ, పార్టీ గ్రామీణ, పట్టణ బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసులు, మోర్ల మురళి, కేవీ శేషయ్య, నాయకులు మహేంద్ర, పెనుబల్లి మహేంద్ర, పంచెడు మౌళి, జొన్నవాడ మాజీ సర్పంచ్ పెంచలయ్య, కాగులపాడు ఏడెం ప్రసన్నకుమార్ రెడ్డి, నాగమబాపురం శ్రీహరి, చల్లయ్యపాలెం భారత్, నాగయగుంట చెంచయ్య, రేబాల వీరప్రసాద్ , మునులపూడి వెంకటేష్ బాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు అజెండా





### ఎమ్మెల్యే విజయశ్రీ వెల్లడి......

పెళ్లకూరు స్వర్ణసాగరం మే 28.

రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడు అజెండా అని సులూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ వెల్లడించారు. పెళ్లకూరులో జరిగిన తెలుగుదేశం పార్టీ పసుపుకుండగా మహానాడు రెండో రోజు ఉద్దేశించి ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపు ఎరగని కృషి చేస్తున్నట్లు ఆమె చెప్పారు. అటు రాజధాని నిర్మాణ విషయంలోనూ, ఇటు రాష్ట్ర అభివృద్ధి విషయంలోనూ నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోవు సంస్థాగత ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు అందరూ ఏకమై పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన మాజీ మంత్రి పరసా వెంకటరత్నం ను, మాజీ



ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధుల ద్వారా నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, పార్టీ క్లస్టర్ ఇంచార్జ నేలవల్లి సిద్దుల నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి శిరసనంబేటి చైతన్య కృష్ణారెడ్డి, అక్రపల్లి మాధవరెడ్డి, సన్నాడి వేణు రెడ్డి, కిలారి గోపి, పేరం రమేష్ నాయుడు, శేఖర్ నాయుడు, యుగంధర్, పోలయ్య, మస్తాన్ రెడ్డి, సురేష్, పరుశురాం, ప్రసాద్, హరి రెడ్డి, రమేష్ రెడ్డి, సుందర రామిరెడ్డి, రమణయ్య, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# మహానాడును తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఒక 'పెద్ద పండుగ'గా భావిస్తారు.

## – సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శృతి రెడ్డి దంపతులు...
## – ఘనంగా మనుబోలు మహానాడు

మనుబోలు, స్వర్ణ సాగరం:

అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టి 44 సంవత్సరాలు ఆయన సందర్భంగా ఆయన జయంతి రోజు మహానాడు జరపడం చాలా సంతోషంగా ఉందని సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మనుబోలు కోదండరాంపురం సీపీఆర్ కళ్యాణ మండపంలో గురువారం మహానాడులో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించింది 8నెలలోనే అధికారం చేపట్టిన ఘనత ఒక అన్న నందమూరి తారాక రామారావుకి చెల్లిందన్నారు. ఆయన పెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని వాటిలో పెన్షన్ ఒకటి గుర్తు చేశారు. అదే తరహాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విడిపోయిన తర్వాత అమరావతి రాజధానిగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ నిత్యం శ్రమిస్తున్నాడని రాజగోపాల్ రెడ్డి అన్నారు. అలాగే రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ డీఎస్సీ ప్రకటించింది ఎంతమంది నిరుద్యోగాలకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఆయనకే చెల్లింది అన్నారు. అనేక పరిశ్రమలో స్థాపనకు లోకేష్ చేస్తున్న కృషి అమోఘమన్నారు. రాష్ట్రంలోనే 25 శాతం పరిశ్రమలో వస్తున్నాయని చెప్పారు. ఐదు సంవత్సరాలు పరిపాలించిన వైకాపా అధినేత అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



రాష్ట్రాన్ని దివాలా తీసి మొత్తం వూట్ చేశాడని విమర్శించారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని కొనియాడారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి సతీమణి సోమిరెడ్డి శ్రుతి రెడ్డి మాట్లాడారు. ముందుగా నందమూరి తారక రామారావు బొమ్మకు పూల మాల వేసి సోమిరెడ్డిరాజు. శృతి రెడ్డి దంపతులు నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అమర రహే చంద్రబాబు నాయుడు జిందాబాద్ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు నాయకులు నినాదాలు చేశారు మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మనుబోలు సొసైటీ చైర్మన్ పొన్నూరు రామకృష్ణ ధన్యవాదాలు చెప్పారు. కళ్యాణ మండపం పసుపు జెండాలు పసుపు తోరణాలతో దగదగలాడింది. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫ్లెక్సీలు భారీగా పెట్టారు.ఈ కార్యక్రమంలోపరిశీలకులు జన్ని రమణయ్య ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి టీడీపీ నాయకులు మనుబోలు నీట్ సంఘ అధ్యక్షులు పచ్చిపాల రామిరెడ్డి. రాయపాటి కిరణ్ కుమార్. మాజీ ఎంపీపీ చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి తిక్కవరపు శ్రీధర్ రెడ్డి తిక్కవరపు వెంకు రెడ్డి. కాగితాలపురు నీటి సంఘ అధ్యక్షులు వెడి చర్ల వెంకటరమణారెడ్డి, చల్ల గిరి చిట్టిబాబు, లక్ష్మీ నరసింహ పురం నీటి సంఘం అధ్యక్షులు కరియాల మధు నాయుడు. మనుబోలు అధికార ప్రతినిధి చేరెడ్డి పద్మనాభ రెడ్డి. కొలనకుదురు నీటి సంఘ అధ్యక్షులు కసిరెడ్డి సునీల్ రెడ్డి శానంపూడి సురేందర్ రెడ్డి. మేదరమెట్ల శేఖర్ నాయుడు.పలగాని బాబు రెడ్డి సర్వేపల్లి తెలుగు యువత అధ్యక్షులు శివుడు రాజ గౌడు. మనుబోలు టౌన్ మాజీ అధ్యక్షులు సాని వెంకట రమణయ్య.అడపాల సతీష్ రెడ్డి. వేమా కిరణ్ సర్వేపల్లి నియోజకవర్గ అధ్యక్షులు చల్లగిరి ప్రసాదు. సర్వేపల్లి శివకుమార్ మోమిడి ప్రసాద్. మానుగుంటసుధాకర్ రెడ్డి.యాత్రపల్లి మహేంద్ర. గోను సుబ్బయ్య,గోను దశయ్య. తదితరులు పాల్గొన్నారు.

# త్యాగం,సహనం, ఐక్యమత్యానికి నిదర్శనం బక్రీద్

షేక్ అబ్దుల్ గఫార్



కనిగిరి స్వర్ణ సాగరం మే 28

త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ వేడుకలను గురువారం కనిగిరి పట్టణంలోని ఈద్గా నందు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.తోటివారి పట్ల కరుణ, సహనం ప్రదర్శించాలనే సందేశాన్ని మత గురువులు ఈద్గాల వద్ద బోధించారు.ఈ బక్రీద్ వేడుకలలో పాల్గొన్న కనిగిరి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ త్యాగ నిరతికి,సహనం, ఐక్యమత్యానికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా స్వార్థం, ద్వేషాలకు అతీతంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు.పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలతో పాటు న్యాయవాది షేక్ సుమైర్, సయ్యద్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

# సమాజ సేవకు అవార్డు అందుకున్న అడ్వకేట్ షేక్ అబ్దుల్ గఫార్‌కు ఘన సన్మానం



కనిగిరి స్వర్ణ సాగరం మే 28

హైదరాబాద్‌లోని టెక్నో మహేంద్ర సమావేశ మందిరంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక "బి ది చేంజ్" అవార్డు కార్యక్రమంలో కె ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, ప్రముఖ న్యాయవాది అడ్వకేట్ షేక్ అబ్దుల్ గఫార్ అత్యున్నత "అపెక్స్ అవార్డు"లో భాగమైన "వ్యాన్‌గార్డ్" అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా స్వీకరించారు.గత రెండు దశాబ్దాలుగా సమాజ హితం, ప్రజల శ్రేయస్సు, విద్యా అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాల్లో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ప్రజాసేవ పట్ల అంకితభావానికి గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడం విశేషం.ఈ సందర్భంగా కనిగిరిలోని వారి కార్యాలయంలో సామాజిక సేవకులు ఘనంగా సన్మానించారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ చమిడిశెట్టి శ్రీనివాసులనాయుడు, మదర్ సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ నాయబ్ రసూల్, సభ్యులు ఎల్ ఐ సి నారాయణ, ఆర్ ఎం పి చెంచులు, న్యాయవాది షేక్ సుమైర్ తదితరులు శాలువాతో సత్కరించి పూలమాలతో అభినందనలుతెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్,అడ్వకేట్ షేక్ అబ్దుల్ గఫార్ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, విద్యా ప్రోత్సాహానికి, సేవా కార్యక్రమాలకు నిరంతరం కృషి చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.

# మినీ మహానాడు విజయవంతం









## సభా ప్రాంగణంలో నందమూరి తారకరామారావు జన్మదిన సంబరాలు
## వేల సంఖ్యలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు

స్వర్ణసాగరం వాకాడు

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా రెండు రోజులపాటు నిర్వహించిన మహానాడులో కార్యక్రమం మండల కేంద్రంలోని షాదీమంజిల్ కళ్యాణ మండపంలో వాకాడు మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు జన్మదినం సందర్భంగా చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి కార్యక్రమాని ప్రారంభించారు.ఈ నేపథ్యంలో పార్టీ పునఃప్రారంభం నుండి పార్టీకి సేవలందించిన సీనియర్ నాయకులు అన్నమేటి చంద్రయ్య, కోట శ్రీనివాసరావు,షేక్ గౌస్ బాషా, బోట్టికాయల సుబ్బమ్మ,భక్తాన్ని కోటమ్మ,చినగ లక్ష్మమ్మ కు శాలువా పూలమాలతో సన్మానం నిర్వహించి మహానాడు మూమెంటో బహుకరించారు. పార్టీపై తమకున్న అభిమానాన్ని చాటిచెప్పుతూ ఎండ సైతం లెక్కచేయకుండా ఈ మహానాడు కార్యక్రమంలో పాల్గొని వర్చువల్ స్క్రీన్ పార్టీ భవిష్యత్తు కార్యాచరణ అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ ఇచ్చిన సందేశాలను కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని ఈ మహానాడు కార్యక్రమం విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి దోసకాయల కృష్ణమూర్తి,తుమ్మల మోహన్ నాయుడు,దువ్వూరు జనార్ధన్ రెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి గంగాధర్ రెడ్డి, చరణ్ రెడ్డి,తీపలపూడి రమణయ్య,పంత్రంగం అరుణ్ కళ్యాణ్, కోట శ్రీనివాసులు, బత్తెన ప్రమీల, చిరంజీవమ్మ, ధనుంజయ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహానాడు.. శింగా రెడ్డి లక్ష్మి నరసారెడ్డికి సన్మానం..

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతం..

## అమరావతి, పోలవరంపై సీఎం చంద్రబాబు కృషి అమోఘం: ప్రశాంతి రెడ్డి

కోవూరు, స్వర్ణ సాగరం,మే 28 :

కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఉత్తమ రైతు శింగా రెడ్డి లక్ష్మి నరసారెడ్డిని మహానాడు సందర్భంగా కోవూరులో ఘనంగా సన్మానించారు. పార్టీకి, రైతు సంక్షేమానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.

**క్లస్టర్లలో ఘనంగా వేడుకలు**

కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో మహానాడు కార్యక్రమాలను బ్రహ్మాండంగా



నిర్వహించారు. పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపుతూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అద్భుతమైన ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్తోంది. అనంతరం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రధాన మహానాడు కూడా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చురుగ్గా పాల్గొన్నారు.

**ఎన్టీఆర్‌కు 'భారత రత్న ' ఇవ్వాలి: వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుజాతి గర్వించదగ్గ మహానాయకుడు, స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్)కు 'భారతరత్న 'పురస్కారం ఇవ్వాలన్నారు .

"రాష్ట్ర భవిష్యత్తును మార్చగల సత్తా ఉన్న నిజమైన ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నవ్యాంధ్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి నిర్మాణాల కోసం చంద్రబాబు రాత్రింబగళ్లు శ్రమిస్తున్నారు. ఆయన పట్టుదల, విజన్ వల్లే రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టింది."

– వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే

**యువగళం.. లోకేష్ బాబు మార్క్**

రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సరికొత్త సంస్కరణలతో ముందుకు సాగుతున్నారని ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ, యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించేలా లోకేష్ బాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు...

**పార్టీ పటిష్టతకు కృషి: శింగా రెడ్డి లక్ష్మి నరసారెడ్డి**

సన్మాన గ్రహీత, పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు శింగా రెడ్డి లక్ష్మి నరసారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి, నీటి సంఘాల పటిష్టతకు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదని, పార్టీ క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నీటి సంఘాల ప్రతినిధులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనిగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు ఫిరోజ్ కు ఘన సన్మానం

కనిగిరి స్వర్ణ సాగరం మే 28



ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు,కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు113 బికనిగిరి బి07బి08 క్లస్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడ౦లో వెన్నెముకలా నిలబడి,పార్టీ శ్రేణులను ఒక్క తాటిపైకి తీసుకువచ్చి మహానాడును విజయోత్సవంగా మార్చిన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ని టౌన్ క్లస్టర్ల కమిటీ మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.పార్టీ కోసం ఎలాంటి పరిస్థితుల్లోనైనా ముందుండి పోరాడే నాయకత్వం,కార్యకర్తల పట్ల అండగా నిలిచే స్వభావం, పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమించే తపన షేక్ ఫిరోజ్ గారిని ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని నాయ కులు కొనియాడారు. మహానాడు విజయానికి ఆయన చేసిన కృషి, సమన్వయం మరియు నాయకత్వం ప్రతి కార్యకర్తలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని అభినందనలు తెలిపారు.

# నియోజకవర్గస్థాయి నాయకులు , బూత్ కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయండి..

– నియోజకవర్గం కన్వీనర్ కృపాలక్ష్మి

– శ్రీరంగరాజపురం స్వర్ణ సాగరం:29:



నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులకు బూత్ కన్వీనర్లకు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జరిగే అవగాహన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజకవర్గం కన్వీనర్ కృపా లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ నాయకులు కమిటీ విభాగం సభ్యులకులి తెలియజేయడమేమనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మాజీ రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి గారి, నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి గారి అధ్యక్షతన గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని సుమారు 256 బూత్ కమిటీల సభ్యులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) సమావేశం బూత్ లెవెల్ ఏజెంట్ల(బి ఎల్ ఎ ) తో శనివారం ఉదయం 9 గంటలకు శ్రీరంగరాజపురం మండలంలోని కొత్తపల్లి మెట్ట దీపికా కళ్యాణ మండపంలో జరుగును. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమున కరుణాకర్ రెడ్డి గారులి, లినియోజక వర్గ పరిశీలకులు వల్లి వేడు పృథ్వీ రెడ్డి లిరాష్ట్ర కార్యదర్శి ఎస్ ఐ ఆర్ ట్రైనర్ వజ్ర భాస్కర్ రెడ్డి, దినేష్ రెడ్డి, భరత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. కావున ఈ కార్యక్రమానికి నియోజక వర్గంలోనీ అన్ని బూత్ కమిటీ నాయకులు కచ్చితంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

# జూన్‌లో టాలీవుడ్ జాతర..

## 'పెద్ది' నుంచి 'స్వయంభూ' వరకు భారీ రిలీజ్‌లు రెడీ!

2026 జూన్ నెల టాలీవుడ్ బాక్సాఫీస్‌కు భారీ వినోదాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది. విభిన్న జోనర్లలో తెరకెక్కిన సినిమాలు వరుసగా థియేటర్లలోకి రానుండటంతో సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా స్టార్ హీరోల చిత్రాలు, హారర్ కామెడీలు, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లు, స్పోర్ట్స్ డ్రామాలు ఇలా అన్ని రకాల సినిమాలు ఈ నెలలో ప్రేక్షకులను అలరించబోతున్నాయి. జూన్ మొదటి వారంలోనే టాలీవుడ్ బాక్సాఫీస్‌కు భారీ ఊపు రానుంది. జూన్ 3న 'అసురాసుర' సినిమా విడుదల కానుంది. యాక్షన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి కనిపిస్తోంది. ఇక జూన్ 4న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ట్రైలర్, టీజర్లు సోషల్ మీడియాలో భారీ హైప్ క్రియేట్ చేశాయి. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో యాక్షన్, ఎమోషన్, స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ ప్రధాన ఆకర్షణలుగా ఉండనున్నాయి. అదే వారంలో జూన్ 5న 'రావ్ బహదూర్' విడుదల కానుంది. అలాగే హాలీవుడ్ ఫాంటసీ యాక్షన్ చిత్రం 'మాస్టర్స్ ఆఫ్ ది యూనివర్స్' కూడా అదే రోజున ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మొదటి వారంలోనే బాక్సాఫీస్ వద్ద మంచి పోటీ కనిపించనుంది. జూన్ రెండో వారం మాత్రం కాస్త నెమ్మదిగా ఉండనుంది. జూన్ 11న 'సంగీతం' అనే సినిమా మాత్రమే విడుదల కానుంది. సంగీతం ప్రధానంగా తెరకెక్కిన ఈ చిత్రంపై సంగీత ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. అయితే అసలు పోటీ మాత్రం జూన్ మూడో వారంలో కనిపించనుంది. జూన్ 19న ఒకేసారి నాలుగు సినిమాలు థియేటర్లలోకి రాబోతున్నాయి. 'బాలన్ ది బాయ్', 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు', హారర్ కామెడీ మూవీ 'చెట్టు మీద దెయ్యం నాకేం భయం', అలాగే ఫ్యామిలీ ఎమోషన్స్‌తో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' సినిమాలు ఒకేరోజు విడుదల కానున్నాయి. ఈ నాలుగు చిత్రాలు పూర్తిగా భిన్నమైన జోనర్లలో ఉండటంతో ప్రేక్షకులకు మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజ్ లభించే అవకాశం ఉంది. ముఖ్యంగా హారర్ కామెడీ సినిమాలకు ఇటీవల మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో 'చెట్టు మీద దెయ్యం నాకేం భయం'పై ప్రత్యేక ఆసక్తి కనిపిస్తోంది. జూన్ చివరి వారం మాత్రం బాక్సాఫీస్ వద్ద భారీ హంగామా ఉండనుంది. జూన్ 26న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ' విడుదల కానుంది. ఈ సినిమాపై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి బజ్ నెలకొంది. అదే రోజున స్పోర్ట్స్ డ్రామా 'సూపర్ గోల్' కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రాజకీయ నేపథ్యంతో తెరకెక్కిన ఇంటెన్స్ డ్రామా 'లెనిన్' కూడా జూన్ 26నే విడుదల కానుండటం విశేషం. దీంతో నెలాఖరులో మూడు ప్రధాన చిత్రాలు ఒకేసారి బాక్సాఫీస్ బరిలోకి దిగనున్నాయి. మొత్తం మీద చూస్తే 2026 జూన్ నెల టాలీవుడ్ ప్రేక్షకులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వబోతోందనే చెప్పాలి. భారీ పాన్ ఇండియా సినిమాల నుంచి చిన్న కాన్సెప్ట్ మూవీస్ వరకు అన్ని రకాల చిత్రాలు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇక వీటిలో ఏ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తుందో చూడాలి.





## వాట్ ఏ ప్లాన్ గురూ.. మహేశ్ బాబు వారణాసి వైల్డ్ యాక్షన్ ఎపిసోడ్ ఆన్ ది వే.. !

మహేశ్ బాబు కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. షూటింగ్ దశలో ఉన్న వారణాసి కొత్త షెడ్యూల్ వార్త ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తోంది. జక్కన్న టీం నెక్స్ట్ సినిమాలో వచ్చే ఓ భారీ వైల్డ్ యాక్షన్ ఎపిసోడ్‌ను ప్లాన్ చేస్తుందట. ఒళ్లు గగుర్పొడిచే స్టంట్స్, భారీ సెట్స్, ఇంటెన్స్ యాక్షన్ కొరియోగ్రఫీ లాంటి కీ ఎలిమెంట్స్ తో ఈ షెడ్యూల్ కొనసాగనుందట. తాజా టాక్ ప్రకారం నాన్ స్టాప్ నెల పాటు రాజమౌళి టీం ప్లాన్ చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. సినిమాలో ఇదే బిగ్గెస్ట్ యాక్షన్ సీక్వెన్స్ అని.. భారతీయ సినిమా చరిత్రలో ఇప్పటిదాకా ఎవరూ ప్రయత్నించని విధంగా ఈ సీక్వెన్స్ ఉండబోతుందన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌తోపాటు మహేశ్ బాబు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఇదే నిజమైతే జక్కన్న మరోసారి తన రికార్డులను తానే బీట్ చేయడం పక్కా అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రాన్ని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీ ఫస్ట్ పార్ట్‌ను 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయన్నట్టు ఇప్పటికే ప్రకటించింది టీం. సెకండ్ పార్ట్ 2029లో వస్తుందని వార్తలు రాగా.. రాజమౌళి టీం రాబోయే రోజుల్లో ఏదైనా క్లారిటీ ఇస్తుందేమో చూడాలి.




## సూర్య 'విశ్వనాథ్ అండ్ సన్స్' విడుదల తేదీ ఖరారు!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'విశ్వనాథ్ అండ్ సన్స్' విడుదల తేదీ తాజాగా ఖరారైంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ లాంగ్ వీకెండ్‌ను టార్గెట్ చేస్తూ ఈ డేట్‌ను లాక్ చేసినట్లు తెలుస్తుంది. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి వరుస హిట్లతో జోరుమీదున్న వెంకీ అట్లూరి, ఈసారి సూర్యతో కలిసి ఒక విలక్షణమైన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాను ప్రేక్షకు ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమాలో సూర్య 40 ఏళ్ల అంతర్జాతీయ పిస్టల్ షూటర్ 'సంజయ్ విశ్వనాథ్' పాత్రలో సరికొత్త లుక్‌లో కనిపించబోతుండగా.. సూర్య సరసన యంగ్ బ్యూటీ మమితా బైజు కథానాయికగా నటిస్తుంది. సీనియర్ నటీమణులు రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్, మరియు భవాని శ్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, నిమిష్ రవి సినిమాటోగ్రఫీని, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

## భారతీయ ఇండీ సినిమాకు కేరాఫ్ అడ్రస్‌గా రానా



తెలుగు హీరో రానా దగ్గుబాటికి చెందిన 'స్పిరిట్ మీడియా' మన దేశంలో ఇండీ సినిమాలకు సరికొత్త ప్లాట్‌ఫామ్‌గా మారుతూ కొత్త ట్రెండ్ సెట్ చేస్తుంది. ఇండియాలోని అన్ని భాషలకు చెందిన చిన్న చిత్రాలను, క్రియేటివ్ కథలను సపోర్ట్ చేస్తూ వాటిని థియేటర్ల వరకు తీసుకురావడానికి స్పిరిట్ మీడియా గట్టిగా ప్రయత్నిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఫిల్మ్ ఫెస్టివల్స్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న సినిమాలను, మన నేటివిటీకి దగ్గరగా ఉండే నిజాయితీ గల కథలను ప్రేక్షకుల వద్దకు తీసుకెళ్లడమే స్పిరిట్ మీడియా మెయిన్ టార్గెట్. దీనివల్ల పెద్దగా గుర్తింపు లేని ఎంతోమంది ప్రతిభావంతులైన దర్శకులు, రచయితలకు తమ కథలను దేశవ్యాప్తంగా చూపించే ఒక అద్భుతమైన ఛాన్స్ దొరుకుతోంది. ఈ ఇండీ ఫిలిం మూవ్‌మెంట్‌లో ప్రస్తుతం నార్త్ ఈస్ట్ సినిమాలు చాలా స్పెషల్‌గా నిలుస్తూ వేగంగా ఎదుగుతున్నాయి. సిక్కిం, అసోం, మణిపూర్ లాంటి ప్రాంతాల నుండి వస్తున్న సినిమాలు ప్రేక్షకులకు ఒక సరికొత్త సినిమాటిక్ అనుభూతి ఇస్తున్నాయి. అక్కడి విభిన్నమైన కల్చర్‌ని, అచ్చమైన భావోద్వేగాలని చాలా రియలిస్టిక్‌గా చూపిస్తూ ప్రపంచవ్యాప్తంగా అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇందుకు బెస్ట్ ఎగ్జాంపుల్ గా ఈ శుక్రవారం థియేటర్లలోకి వస్తున్న సిక్కిం మూవీ 'షేప్ ఆఫ్ మోమో'ని చెప్పుకోవచ్చు. త్రిబేనీ రాయ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఇప్పటికే 15కి పైగా అంతర్జాతీయ అవార్డ్స్ గెలుచుకుంది. జోయా అక్తర్, పాయల్ కపాడియా లాంటి క్రేజీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌కి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ గా సపోర్ట్ ఇవ్వడం విశేషం. ఇలాంటి అద్భుతమైన సినిమాలను థియేటర్లకు తీసుకురావడం ద్వారా స్పిరిట్ మీడియా అన్ని ప్రాంతాల సినిమాలకు సమానమైన ఇంపార్టెన్స్ ఇస్తూ ఒక మంచి సినిమా కల్చర్ ని బిల్డ్ చేస్తోంది.